మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను

శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509



సంపుటి 10 | సంచిక 185 | కర్నూలు | శనివారం ఆగష్టు 02 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తా

## సీఎం చంద్రబాబు..



కడప: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ) స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు చంద్రబాబు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే ధోరణిలోనే జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లాడరా? అని నిలదీశారు సీఎం చంద్రబాబు.జగన్ అండ్ కో లాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లుగా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయని.. తస్మాత్ జాగ్రత్త అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కడప జిల్లా జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు ఇవాళ(శుక్రవారం ఆగస్టు 1) పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో వెళ్లారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో ఆటో కార్మికుడికి బాడుగ ఇవ్వగా.. చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. అనంతరం గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదల సేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు.ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన చేసినట్లు సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. త్వరలోనే కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, టీడీపీ ఎమ్మెల్యేలు, ఖ4 కుటుంబాల మార్గదర్శకులు, చేనేతలు, ప్రజలు హాజరయ్యారు.

# కేంద్ర మంత్రి గడ్కరికి తిరుపతి లో ఘన స్వాగతం





తిరుపతి,ఆగస్టు01(శ్రీచక్ర):తిరుమల పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి రేణిగుంట ఎయిర్పోర్ట్ లో సాదర స్వాగతం లభించింది.ప రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ,టీటీడీ బోర్డు మెంబెర్ భాను ప్రకాష్ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు,బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు స్వాగతం పలికారు.





# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ**

**నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ**

**సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన**

న్యూఢిల్లీ,ఆగస్ట్1( : జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు-వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# లోక్‌సభలో పదో రోజూ ఆగని ఆందోళనలు..

## సోమవారానికి వాయిదా



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై 10 రోజులవుతున్నా లోక్‌సభ లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగాయి. బీహార్ (లో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. స్పీకర్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ప్రతిపక్ష సభ్యులు పట్టించుకోకపోవడంతో సభను ముందుగా మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత 2 గంటల వరకు వాయిదా వేశారు.మధ్యాహ్నం 2 గంటలకు లోక్‌సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కంటిన్యూ చేశారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని నినాదాలు చేశారు. దాంతో స్పీకర్ ఓంబిర్లా సభను సోమవారానికి వాయిదా వేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ పునఃప్రారంభం కానుంది.అయితే లోక్‌సభలో 10వ రోజూ కూడా ఎలాంటి చర్చ జరగకపోయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఇన్ అసెంబ్లీ కాన్‌స్టిట్యెన్సీస్ ఆఫ్ ద స్టేట్ గోవా బిల్లు ? 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు ? 2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు ? 2024 ఉన్నాయి.

# ఘనంగా గద్వాల కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు పటేల్ శేషురెడ్డి ఎంగేజ్మెంట్ వేడుకలు





కర్నూలు, ఆగస్టు 1 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని సస్య రెసిడెన్సి హోటల్లో అంగరంగ వైభవంగా జరిగిన గద్వాల కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు పటేల్ శేషురెడ్డి, హరిత రెడ్డిల ఎంగేజ్మెంట్ వేడుకలు గురువారం ఘనంగా జరిగింది. చిన్ననాటి మిత్రులు, బంధుమిత్రులతో కలిసి కర్నూల్ లోని సస్య రెసిడెన్సిలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీచక్ర మీడియా సంస్థ ఎండి డి.కె.హరినాథ్ రెడ్డి, మెగా న్యూస్ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ గూడూరు గోపాల్, కొత్తగూడెం క్రాస్ వైన్ షాప్ యజమాని నాగశ్రీకర్, గద్వాల సీడ్ ఆర్గనైజర్ వెంకట్రాంరెడ్డి, బంధు, మిత్రులు హాజరయ్యారు.

# రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకం

## ఆటో మ్యుటేషన్ పక్రియకు శ్రీకారం

### పక్రియను పరిశీలించిన కలెక్టర్

విజయవాడ,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ): ఆటో మ్యుటేషన్ పక్రియకు శ్రీకారంచుట్టడం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకమయ్యాయని.. ఇదో విప్లవాత్మకమైన మార్పు అని, కొత్త విధానంలో ఒకేరోజు ఒకే చోట చాలా తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్‌తో పాటే తక్షణ మ్యుటేషన్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలోని 17 మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో శుక్రవారం ఆటో మ్యుటేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి నగరంలోని గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ అవుతున్న పక్రియను పరిశీలించారు. నగరంలోని చిట్టినగర్‌కు చెందిన నంబూరు సామ్రాజ్యలక్ష్మి కొనుగోలు చేసిన రెసిడెన్షియల్ ఆస్తి రిజిస్ట్రేషన్, ఆటో మ్యుటేషన్ పక్రియను స్టెప్ 1 మొదలు స్టెప్ 7 వరకు చివరగా మ్యుటేషన్ సర్టిఫికేట్ జనరేట్ అయినంత వరకు పక్రియను పరిశీలించారు. ఇదంతా అరగంటలోనే పూర్తికావడంతో ఇరు పార్టీలు ప్రభుత్వ సేవల్లో వేగంపై ఆనందం వ్యక్తం చేశాయి. కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్రలు లబ్ధిదారుకు మ్యుటేషన్ సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఆస్తి రిజిస్ట్రేషన్ తర్వాత మునిసిపల్ రికార్డుల్లో యజమాని పేరు మారాలంటే రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత డాక్యుమెంట్లతో మునిసిపల్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవడం,' కూడా కొంత సమయం పట్టడం జరుగుతుండేదని.. ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన ఆటో మ్యుటేషన్ వల్ల ఆస్తి రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ కూడా పూర్తవుతుందని.. మునిసిపల్ డేటా బేస్‌లో ఆటోమేటిక్‌గా యజమాని పేరు మారిపోతుందని వివరించారు. ఆటో మ్యుటేషన్ వల్ల ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతు ందని, రిజిస్ట్రేషన్ కారా ్యలయంలోనే మ్యుటేషన్ జరిగిపోతుందన్నారు. డాక్యుమెంటేషన్ వర్క్ తగ్గడమే కాకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలందుతాయన్నారు. రిజిస్ట్రేషన్, మునిసిపల్ డిపార్టుమెంట్ల అని.. ఈ విధానాన్ని అందుబాటు-లో ఉంచిన గౌరవ ముఖ్యమం త్రికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# సంపాదకీయం

## ఆపరేషన్ సింధూర్

### ఎవరు పాస్... ఎవరు ఫెయిల్

పహేల్గాం లో ఉగ్రవాదుల దాడి అనంతరం భారత్ సైన్యం పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల స్థావరాలపై దాడి చేసి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించాయి. ఆపరేషన్ సింధూర్ అని పేరుతో నిర్వహించిన ఈ దాడులతో పాకిస్తాన్ దాదాపు కాళ్ళ బేరానికి వచ్చింది. అయితే ఈ విషయంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి ఈ ఆపరేషన్ ఈ విధంగా నిర్వహించారు. పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద శిబిరాలను దాడి చేసే సందర్భంగా పాకిస్తాన్ ఈ విధంగా స్పందించింది, అందుకు భారత్ ఎలా వాటిని తిప్పికొట్టిందనే విషయాలపై సుదీర్ఘంగా వివరించారు. అయితే కానీ ఈ విషయంలో లోక్ సభలో లోతుగా చర్చించాలని కాంగ్రెస్ పట్టుబట్టడం చర్చకు దారితీసింది. ఈ విషయంలో కాంగ్రెస్ ఆ ఆపరేషన్ కు సంబంధించి వివరాలను అడగడం లో తప్పేమీ లేదు. కానీ బహిరంగంగా ఈ విషయంపై చర్చించాలని పట్టుపట్టడం బీజేపీని ఇరుకున పెట్టాలని చేస్తున్న ప్రయత్నంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. నరేంద్ర మోడీ సూటిగా మాట్లాడుతారు. ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే విధంగా మాట్లాడుతారు. అవసరమైతే లోతైన విషయాలను బయటకు తీసి.. గత పరిణామాలను ప్రజల ముందు ఉంచుతారు. తద్వారా ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం లేకుండా చేస్తారు. అయితే అలాంటి మోడీ ఇప్పుడు వ్యవహరిస్తున్న తీరు.. మాట్లాడిన తీరు ప్రతిపక్షాలకు ఆయాచితమైన వరం లాగా మారిందని విశ్లేషకులు అంటున్నారు. పార్లమెంట్లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరిగింది. ఈ చర్చలో పాకిస్తాన్ దేశాన్ని.. ప్రతిపక్షాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా విమర్శించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ దేశం యుద్ధంలో ఓడిపోయిందంటే కొంతమందికి బాధ కలుగుతుందని ప్రధాని ఆరోపించారు. దేశ ప్రజల ముందు ప్రతిపక్ష పార్టీ నాయకులు పాకిస్తాన్ దేశానికి వత్తాసు పలుకుతున్నారు అనే దిశగా సంకేతాలు ఇచ్చారు. కానీ నరేంద్ర మోడీ మాట్లాడిన తీరును చూస్తే వేరే విధంగా ఉంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గొప్పగా ప్రాజెక్ట్ చేసుకోలేకపోతోంది. ఆపరేషన్ సిందూర్ గురించి చర్చ జరిగినప్పుడు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వేరువేరుగా కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు. "యుద్ధాన్ని ఆపానని శ్వేత దేశం అధ్యక్షుడు చెబుతున్నారు. యుద్ధం ఎవరి ప్రమేయం వల్ల ఆపలేదని మీరు అంటున్నారు. అలాంటప్పుడు శ్వేత దేశ అధ్యక్షుడిని అబద్దాలకోరు అని చెప్పవచ్చు కదా. ఈ పార్లమెంట్ వేదిక ముందు మీరు ఆ ప్రకటన చేస్తే దేశ ప్రజలు సంతోషిస్తారు కదా. దేశ ప్రధాని ఎటువంటి షరతులకు లొంగలేదని భావిస్తారు కదా. పైగా ఇటువంటి బలమైన నేత ప్రధానమంత్రిగా ఉండడాన్ని గొప్పగా అనుకుంటారు కదా.." అని రాహుల్, ప్రియాంక వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రతిపక్షాలను విమర్శించడంలో.. పాకిస్తాన్ దేశాన్ని దుయ్యబట్టడంలో విజయవంతమైన ప్రధాని.. రాహుల్, ప్రియాంక అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయారు. పైగా యుద్ధాన్ని మధ్యలో ఆపిన ప్రధానిగా ఆయన అపకీర్తి మూటకటుకున్నారు.. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నరేంద్ర మోడీని మరింత ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు.. ఇందిరా గాంధీ ధైర్యంలో 50 శాతం వంతు ఉంటే.. యుద్ధాన్ని నరేంద్ర మోడీ మధ్యలో ఆపే వారు కాదని పేర్కొన్నారు. రాహుల్, ప్రియాంక సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేని ప్రధాని.. ఉగ్రవాదం పై పోరులో చర్యలు తీసుకోకుండా ప్రపంచంలో ఏ దేశం కూడా భారత్ ను అడ్డుకోలేదని వ్యాఖ్యానించడం విశేషం. అమెరికా ఉపాధ్యక్షుడు మే 9న తనకు ఫోన్ చేశారని.. పాకిస్తాన్ అతిపెద్ద దాడి చేస్తుందని హెచ్చరించారని.. ఒకవేళ అలాంటి దాడికి వారు దిగితే మా చర్య తీవ్రంగా ఉంటుందని చెప్పానని మోడీ వివరించారు.. రాహుల్ గాంధీ విమర్శించారని, ప్రియాంక గాంధీ ప్రశ్నించారని కాదు గాని.. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రధాని ఒక క్లారిటీ ఇస్తే దేశ ప్రజలకు కూడా మరింత స్పష్టత వచ్చేది. ఈ విషయంలో ప్రధాని ఎందుకనో అసలు విషయం దాస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు..ఈ ఆపరేషన్ లో భారత్ పై కూడా పాకిస్తాన్ ఎదురుదాడి చేసి జెట్ ఫైటర్స్ ను కూల్చివేసినట్లు ప్రచారం చేసుకోవడం సర్వసాధారణమే. అయితే ఎన్ని జెట్ ఫైటర్స్ మనం కోల్పోవాల్సి వచ్చింది, ఈ విషయంలో ట్రంప్ ఎందుకు జోక్యం కల్పించుకోవాల్సి వచ్చింది. ఆపరేషన్ ను ఆపేయాలని ట్రంప్ అన్న వెంటనే ఎందుకు ఆపాల్సివచ్చిందనే విషయాలపై వివరాలు తెలియచేయాలని కాంగ్రెస్ సభలో కోరింది. ఈ ఆపరేషన్ తో చావుదెబ్బ తిన్న పాకిస్తాన్ ఇంకా ఒకటి, రెండు రోజులు యుద్ధం ఇలాగే కొనసాగితే తాము నామరూపాలు లేకుండా పోతామని గ్రహించి అమెరికా శరణు వేడినట్లు తెలుస్తోంది. దీంతో స్పందించిన ట్రంప్ ఇక ఆపరేషన్ ఆపివేయాలని ప్రధానిని కోరడం ఆ సమయంలోనే యుద్ధ విరమణ ప్రకటించడంతో ట్రంప్ కోరిక మేరకే యద్ధం ఆపారనే ప్రచారం జరిగింది. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని, భారత్ పై ట్రంప్ ఆధిపత్యం ఏంటనే ప్రశ్న కూడా ఉత్పన్నమయ్యింది. ట్రంప్ చేయమంటే యద్ధం చేయడం, ఆపమంటే ఆపివేయడంలోకూడా అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఇన్ కెమెరా లో చర్చిస్తే సరిపోతుందిదేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి విషయాలపైలోక్ సభలోబహిరంగంగా కాకుండా అంతర్గత సమావేశం నిర్వహించి, ఇన్ కెమెరా లో చర్చిస్తే తప్పేమీ లేదు. యద్ధం వల్ల శత్రు దేశాన్ని ఏవిధంగా దెబ్బకొట్టారో వివరాలతో పాటు, మనం కూడా ఎంతవరకు నష్టపోయామో కూడా ప్రధాన విపక్ష నేతలకు తెలియచెప్పాల్సిన బాధ్యత కూడా ఉంది అనే వాదన కూడా వినిపిస్తోంది

# రైతుకు దొరికిన మరో వజ్రం



కర్నూలు, ఆగస్టు 1, కర్నూలు జిల్లాలో వజ్రాల వేట ఊపందుకుంది. వర్షాలు కురుస్తుండటంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు వజ్రాల కోసం పొలాల్లో వెతుకుతున్నారు. తుగ్గలి మండలం దిగువ చింతలకొండలో ఓ రైతుకు దొరికిన వజ్రాన్ని రూ.13.5 లక్షలకు ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. అయితే, వజ్రాల కోసం జనం పొలాల్లో తిరగడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు సైతం ఎక్కువ ధర చెల్లించి వజ్రాలను కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నారు. కర్నూలు జిల్లాలో వజ్రాల వేట కొనసాగుతోంది.. వర్షాలు పడటంతో జిల్లాతో పాటూ ఇతర ప్రాంతాల నుంచి వచ్చి గాలిస్తు?న్నారు. తాజాగా తుగ్గలి మండలంలోని దిగువ చింతలకొండ గ్రామంలో ఒక రైతుకు రెండు రోజుల కిందట పొలం పని చేస్తుండగా వజ్రం దొరికింది. ఆ వజ్రాన్ని అమ్మకానికి పెట్టారు.. చెన్నంపల్లికి చెందిన ఒక కొత్త వ్యాపారి దానిని రూ.13 లక్షల 50 వేలకు కొనుగోలు చేశాడు. వజ్రం దొరికిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. కర్నూలు జిల్లా జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, ఉప్పర్లపల్లి రెవెన్యూ పొలాల్లో వజ్రాలు దొరుకుతుంటాయి. ఈ సంవత్సరం పెండేకల్లు, డీసీకొండ పొలాల్లో కూడా వజ్రాలు లభించాయి. చాలా సంవత్సరాల క్రితం రాంపల్లి గ్రామ పొలాల్లో ఇద్దరు రైతులు వ్యవసాయ పనులు చేస్తుండగా వారికి వజ్రం దొరికింది. జొన్నగిరి, పెరవలి, గుత్తి, అనంతపురం వ్యాపారులు అందరూ కలిసి విలువైన, బరువైన వజ్రం ఎవరికైనా దొరికితే తక్కువ ధరకు కొనుగోలు చేస్తారని స్థానికులు చెబుతున్నారు. తొలకరి జల్లులు పలకరించగానే కర్నూలు జిల్లాలో వజ్రాలు మెరుస్తున్నాయి. రంగురాళ్లు తమ చేతిలో మెరిసి రాత మారుస్తుందని ఆశతో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వజ్రాల కోసం వందలాది మంది పొలాల్లో వెతుకుతున్నారు. అయితే వందలాది మంది పొలాల్లో తిరగడంతో భూమి గట్టిపడి సాగుకు ఇబ్బందిగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో తిరుగుతూ మొక్కలు తొక్కేస్తుండటంతో పంట దెబ్బతింటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు విసిగిపోయి "మా పొలాల్లో వజ్రాలు వెతకరాదు" అని హెచ్చరిక బోర్డులు పెడుతున్నారుగతంలో వజ్రాలు కొనేందుకు ఒకరిద్దరే ఉండేవారు. అప్పుడు వాళ్ళు ఎంత ఇస్తే అంత తీసుకొని వజ్రాన్ని వాళ్లకి ఇచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు కొనేవాళ్ళు ఎక్కువయ్యారు. దొరికే రాళ్ల నాణ్యతను బట్టి పోటీ పడి ధర చెల్లిస్తున్నారు. మొత్తం పది మంది వ్యాపారులు కొనేందుకు పోటీ పడుతున్నారు. వజ్రం విలువ తెలిసిన వాళ్ళు ఏజెంట్లు చెప్పిన ధర నచ్చకపోతే నేరుగా వ్యాపారులకు సమాచారం ఇస్తున్నారు. వెంటనే వ్యాపారులు అక్కడికి చేరుకొని వేలం పాట నిర్వహిస్తారు. ఎక్కువ డబ్బులు ఎవరు ఇస్తే వారికే ఆ వజ్రం దక్కుతుంది.

# వైకాపా హయంలో ఇసుక స్కాం చాలా పెద్దది

### ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

విజయవాడ,వైసీపీ ఇసుక దోపిడీపై ఎమ్మెల్యే వసంతకృష్ణప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేసారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక స్కామ్ చాలా పెద్దది. వైసీపీ ఇసుక దోపిడీ వివరాలు నా దగ్గరున్నాయి. సిట్ విచారణకు పిలిస్తే వాస్తవాలు వివరిస్తా. ఇసుక ద్వారా వైసీపీ నేతలు వేలకోట్లు దోచుకున్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ లో సిట్ విచారణలో కోట్లు బయటకొస్తున్నాయని అన్నారు. త్వరలో ప్రధాన సూత్రధారి పాత్ర కూడా బయటకొస్తుందని అన్నారు.

# మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్.

అమరావతిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం నాడు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆగస్టు నెలలో అమలు చేయబోయే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రివ్యూ చేసారు. రెండు కార్యక్రమాల్లో పాల్గొనాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసారు. చంద్రబాబు మాట్లాడుతూ రైతు భరోసా పేరిట రైతులను జగన్ మోసం చేశాడు. కేంద్ర సాయంతో కలిపి రైతుల ఖాతాల్లో రూ.20 వేలు.. కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. చేపట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడంతోనే నష్ట పోయాం.. త్వరలోనే నామినేటెడ్ పదవులనూ భర్తీ చేస్తామని అన్నారు. నాకు పార్టీ కార్యకర్తలే ముఖ్యం.. కష్టపడి పనిచేసిన వారికి త్వరలోనే పదవులని అన్నారు.

# వైయస్ జగన్‌ను అడ్డుకునేందుకు ఇంతగా దిజారిపోవాలా?



**కూటమి సర్కార్‌పై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఫైర్**

**నెల్లూరులోని వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన అనిల్ కుమార్ యాదవ్**

**- రోడ్లను తవ్వి, బారికేడ్లను అడ్డం పెట్టి ఆటంకాలు**

**- జగన్‌ను కలవనివ్వకుండా జనంను అడ్డుకోగలరా.?-**

**నోటీసులు, కేసులతో అభిమానులను నిలువరించగలరా.**

**?- లాఠీచార్జ్‌తో భయబ్రాంతులకు గురి చేసే యత్నం**

**- ఎన్ని కుట్రలు చేసినా వైయస్ జగన్‌ను ఆపలేరు:**

**స్పష్టం చేసిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్**

నెల్లూరు:నెల్లూరులో మాజీ సీఎం వైయస్ జగన్‌ను అడ్డుకునేందుకు చంద్రబాబు నేతృత్వం లోని కూటమి సర్కార్ ఇంతగా దిగజారిపోవాలా అని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. నెల్లూరు లోని వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎప్పుడూ చూడని విధంగా రోడ్లను తవ్వి జనంను ఆపాలని ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లు అడ్డం పెట్టి అభిమానులను వైయస్ జగన్‌కు దూరం చేయాలనుకోవడం చంద్రబాబు అవివేకమని అన్నారు. లాఠీచార్జ్‌తో ప్రజలను భయబ్రాంతులకు గురి చేసేందుకు పోలీసులను దుర్మార్గంగా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు చేసినా వైయస్ జగన్‌కు ఉన్న ప్రజాధరణను ఆవగింతైనా తగ్గించలేకపోయారని అన్నారు.

ఇంకా ఆయనేమన్నారంటే...మా పార్టీ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డిలను పరామర్శించడానికి మాజీ సీఎం వైయస్ జగన్ నెల్లూరు పర్యటనకు వస్తుంటే కూటమి నాయకులు తట్టుకోలేకపోయారు. ఆంక్షల పేరుతో చివరి వరకు ఆయన పర్యటనను అడ్డుకోవాలని చూశారు. చివరికి అది సాధ్యం కాకపోవడంతో ఆయన కోసం వచ్చే వేలాది మంది అభిమానులను పోలీసులతో బెదిరించి, భయపెట్టి రోడ్ల మీదకు రాకుండా చేయడానికి ఆఖరి క్షణం వరకు ప్రయత్నించారు. హెలిప్యాడ్ దగ్గర, జైలు వద్ద, ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి విచిత్రమైన ఆంక్షలు సృష్టించి జగన్ పర్యటనకు ప్రజలెవరూ రాలేదని మీడియాలో చూపించే ప్రయత్నం చేసిన కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. వైయస్ జగన్ కోసం వచ్చే వెలకట్టలేని ప్రజాభిమానాన్ని ఎవరికీ ఆపతరం కాదని నెల్లూరు పర్యటనతో మరోసారి నిరూపితమైంది. గత వారం పదిరోజులుగా నెల్లూరు జిల్లాలో పోలీసులు అనుసరించిన వైఖరి చూస్తే ఇక్కడున్న వారందరికీ మనం బ్రిటీష్ పాలనలో ఉన్నామా అనే అనుమానాలు కలుగుతున్నాయి. జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న ప్రతిపక్ష నేతకు రక్షణ కల్పించడం కోసం కేవలం 10 మంది పోలీసుల భద్రత కల్పించి, ఆయన కోసం వస్తున్న ప్రజలను అడ్డుకోవడానికి దాదాపు 2 వేల మంది పోలీసులను కూటమి ప్రభుత్వం మోహరించింది. నెల్లూరు కార్పొరేషన్, ఓగూరు చుట్టూ వాహనాలు వెళ్లకుండా రోడ్లు తవ్వేసిన దారుణమైన అకృత్యాలకు పాల్పడ్డారు.

- ప్రజాభిమానంను చూసి భయపడ్డ ప్రభుత్వం:

ప్రభుత్వం పోలీసులతో ఎన్ని ఆటంకాలు కల్పించినా అవన్నీ లెక్కచేయకుండా అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. వైయస్ జగన్‌కు ఉన్న ప్రజాభిమానాన్ని చూసి ప్రభుత్వమే భయపడింది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలపై ఏవైనా కేసులు నమోదైనా భయపడాల్సిన పనిలేదు. వారందరికీ లీగల్ గా పార్టీ అండగా నిలబడుతుంది. వేలాది మంది అభిమానులు వచ్చినప్పుడు జరిగిన తోపులాటలో కానిస్టేబుల్ కింద పడితే దాన్ని కూడా కూటమి నాయకులు రాజకీయం చేస్తున్నారు. ఆ సంఘటనను అడ్డం పెట్టుకుని మా నాయకులు ప్రసన్నకుమార్ రెడ్డి మీద కేసు పెట్టాలని చూస్తున్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు వైయస్సార్సీపీ భయపడేది ప్రసక్తే ఉండదు.

- విషం చిమ్మడమే ఎల్లో మీడియా పని:

వారం రోజులుగా ఎల్లో మీడియాకు చెందిన ఛానెళ్లు, పేపర్లు నా వ్యక్తిత్వ హననం చేయడమే పనిగా పెట్టుకుని నా మీద అసత్య కథనాలు ప్రసారం చేస్తున్నాయి. మైనింగ్ వ్యవహారంలో కేసులు ఎదుర్కొంటున్న శ్రీకాంత్ రెడ్డి నేను కలిసి క్వార్ట్జ్ మైనింగ్ చేసి కొన్ని ఆస్తులు కూడబెట్టామని, ఆ విధంగా శ్రీకాంత్‌రెడ్డి వాంగ్మూలం ఇచ్చాడని పేపర్లలో అసత్య కథనాలు రాయిస్తున్నారు. నిజానికి తాను ఆ వాంగ్మూలం ఇవ్వలేదని, పోలీసులు తనతో బలవంతంగా సంతకం చేయించుకున్నారని శ్రీకాంత్ రెడ్డి జడ్జి ముందు వాంగ్మూలం ఇచ్చారు. అక్రమ మైనింగ్ చేసి ఆస్తులు కూడబెట్టానని రాస్తున్న ఇవే పేపర్లు, గతంలో నేను రెడ్లకు వ్యతిరేకమని, కాకాణి గోవర్ధన్‌రెడ్డితో నాకు పడటం లేదని, అనిల్‌కి వ్యతిరేకంగా వాళ్లంతా ఒక్కటయ్యారని కూడా కథనాలు రాశారు. ఇప్పుడు ఇవే ఛానెళ్లు నేను, కాకాణి కలిసి ఒక డీల్ చేశామని రాస్తున్నాయి. మంత్రిగా అయిన కొత్తలో తప్ప, గడిచిన అయిదేళ్లుగా నేను ఏనాడూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇంటి గడప తొక్కలేదు. మా మధ్య మనస్పర్థలు సృష్టించి దూరం చేసిన వారే, ఈరోజు పార్టీ మారి మేమిద్దరం ఒక్కటిగా డీల్స్ చేశామని పత్రికల్లో ఆధారాల్లేకుండా అసత్య వార్తలు రాయిస్తున్నారు. నాపైన తప్పుడు కథనాలు రాస్తున్న వారికి సవాల్ చేస్తున్నాను. నా ఆస్తులపై ఎలాంటి విచారణకైనా సిద్ధం. దీనిపై సీఎం చంద్రబాబుకు కూడా లేక రాసేందుకు సిద్ధం. వైయస్ఆర్‌సీపీలో ఉండి, ఎన్నికల్లో తెలుగుదేశంలో చేరిన ఆ దంపతులే నాపైన కక్షతో తప్పుడు కేసుల్లో ఇరికించేందుకు కుట్రలు చేస్తున్నారు.

# నైపుణ్య యువతకు పుట్టినిల్లు రాయలసీమ..

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, రాయాలసీమ అంటే ఫ్యాక్షన్ కు పుట్టినిల్లు కాదని, రాయలసీమ అంటే.. నైపుణ్య విలువలకు, పట్టుదల గల యువతకు పుట్టినిల్లు అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రశంశించారు. గురువారం రాత్రి కడప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో.. రాయల్స్ ఆఫ్ రాయలసీమ (ఖీఖీ) క్రికెట్ టీమ్ లోగో లాంచింగ్ కార్యక్రమానికి జిల్లా. కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరరై.. ఆయన చేతుల మీదుగా లోగోను, థీమ్ సాంగ్ వీడియోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగస్టు 8 నుండి 23వ తేదీ వరకు విశాఖలో జరిగే ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో పాల్గొనే.. రాయలసీమ క్రికెట్ టీమ్ కు సంబంధించి రాయల్స్ ఆఫ్ రాయలసీమ అనే పేరుతో.. అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఫ్రాంచీస్ ప్రాతినిత్యం వహిస్తోందన్నారు. నలుగురు ఐపీఎల్ క్రీడలకు ఎంపికైన నలుగురు క్రీడాకారులతో కలిసి ఒక టీమ్ ఈ రోజు ఒక రాష్ట్ర స్థాయి మ్యాచ్ లో పాల్గొంటున్న అందుకు అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యంత ప్రధాన్యతనునిస్తూ.. క్రీడాలకు అత్యంత ప్రాధాన్యతను ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దెందుకు ఇలాంటి క్రికెట్ స్టేడియాలను, క్రీడా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. గతంలో రాయలసీమ అంటే.. సినిమాల్లో చూపినట్లు కాకుండా... పౌరుషానికి, పట్టుదలకు పుట్టినిల్లు అని గుర్తు చేశారు. రాయలసీమలో ఇలాంటి క్రికెట్ స్టేడియం వుండటం అదికూడా కడపలో ఉండటం మన జిల్లా యువతకే కాకుండా రాయల సీమ యువ క్రీడాకారులకు సువర్ణ అవకాశం అన్నారు. రాయలసీమ ప్రాంతాల యువతకు అవకాశాల కొరత తప్ప.. టాలెంట్ లో ఏ మాత్రం కొరత లేదన్నారు. విశాఖలో జరిగే ఏపీఎల్ మ్యాచ్ లో రాయల్స్ ఆఫ్ రాయలసీమ టీమ్ ఖచ్చితంగా విజయ ఢంకా మోగిస్తుందనే ఆశాభావాన్ని జిల్లా కలెక్టర్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా కలెక్టర్ తోపాటు.. అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఫౌండర్ శ్రీధర్, కో. చైర్మన్ రాజారెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ఆంధ్ర క్రికెట్ అసోసియోషన్ కడప స్టేడియం చైర్మన్ శ్రావణ్ రాజ్ రెడ్డి, కెఎస్ఆర్ఎం విద్య సంస్థల చైర్మన్ చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కోచ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణంలో సిపిఐ భారీ ర్యాలీ

జగ్గయ్యపేటభారత కమ్యూనిస్ట్ పార్టీ యన్.టి.ఆర్ జిల్లా ద్వితీయ మహా సభలు సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు మహ్మద్ మన్సూర్ స్మారక స్థూపాన్ని రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఏర్పాటు చేసిన సభ వేదిక వరకు సిపిఐ పార్టీ భారీ ర్యాలీ చేపట్టింది. ఈ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ,సిపిఐ యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్,సిపిఐ జాతీయ నాయకులు అక్కినేని వనజా,మాజీ యం.యల్.సి జెన్ని విల్సన్,ఎఐవైయఫ్ జాతీయ కార్యదర్శి పరుచూరి రాజేంద్ర,జగ్గయ్యపేట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు,ఎఐటియుసి నియోజకవర్గ ప్రసాద్,మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శులు మాశెట్టి రమేష్, షేక్ కరీం,భోగ్యం నాగులు,మహ్మద్ అసదుల్లా మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు,పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ ఈశ్వరీదేవి మఠానికి పది లక్షల చెక్కును అందజేసిన టిటిడి యువనేత కానాల మల్లికార్జున్ రెడ్డి..

బ్రహ్మంగారిమఠం ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని సాక్షాత్తు పరమేశ్వరి స్వరూపిణి అయిన జగన్మాత శ్రీ ఈశ్వరీ మహాదేవి మఠం ఆలయ పునర్నిర్మాణానికి పది లక్షల రూపాయల విరాళాన్ని ఇస్తామని చెప్పిన మేరకు ఆమొత్తాన్ని టీడీపీ మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి బుధవారం అందజేశారు. వివరాల్లోకి వెలితే కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో వెలసినటువంటి జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠం ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,బి.మఠం టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సమక్షంలో శ్రీఈశ్వరీదేవి మఠం ఆలయ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివకుమారస్వాములవారికి,ఆలయ కార్య నిర్వాహక అధికారి బి.వీ.జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో బ్రహ్మం గారిమఠం మండల డి. అగ్రహారం గ్రామ వాస్తవ్యులు టీడీపీ మండల యువనాయకులు కానాల మల్లి కార్జున రెడ్డి,వారి ధర్మ పత్ని శ్రీమతి కానాల మాధవీరెడ్డి ల చేతుల మీదుగా పది లక్షల రూపాయల విరాళాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ మఠాధిపతులు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను మరియు టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డిని వారి సతీమణి కానాల మాధవీరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అటాధిపతి ి గాను ఎంతమంది భక్తులు ముందుకు వచ్చి విరాళాలు అందజేసి తద్వారా అమ్మవారి ఆలయం పునర్ నిర్మాణంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరియు నాగయ్య, లగసాని గంగరాజు,మస్తాన్,గుజ్జు రామాంజనేయులు,పుట్టాల శివ యాదవ్,యర్ర నాగు ఓబయ్య,నాగిపోగు మధు తదితరులు పాల్గొన్నారు.

## క్రొత్తగా మంజూరైన జీవిత భాగస్వామి పింఛన్లుటిడిపి నాయకులు నెల్లూరు

### మోహన్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ




కోట ఆగస్టు 1 (శ్రీ చక్ర): : రాష్ట్ర వ్యాప్తంగా జీవిత భాగస్వామి పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసింది.ఇందులో భాగంగా తిరుపతిజిల్లా కోట మండలం కొత్తపాలెం పంచాయతీ పరిధిలో అర్హులైన 10 మంది వితంతువులకు క్రొత్తగా పింఛన్లు మజురయ్యాయి. సదరు పింఛన్లను సచివాలయం సిబ్బంది టిడిపి నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తప్పక అమలు చేస్తుందని తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసిన ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకం,తల్లికి వందనం పథకం సూపర్ సక్సస్ అయ్యాయని తెలిపారు. ఈనెల రైతులకు అమలు చేయబోయే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వంలో గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ సహకారంతో గ్రామంలో మరెన్నో అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యానాటి. నారాయణ,గ్రామపార్టీ అధ్యక్షులు ముంగర.మురళి రెడ్డి,ప్రధానకార్యదర్శి మట్టిగుంట. సురేంద్ర బాబు,బూత్ కన్వీనర్లు చేవూరు.కోటేశ్వర రావు,గుండాల.సుబ్రమణ్యం, కందల. రాధాకృష్ణారెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి, వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నపాలెం లో వితంతువుల పెన్షన్లు అందజేత




కోటఆగస్టు1 (శ్రీ చక్ర) : కోట మండలం వెంకన్నపాలెం గ్రామ సచివాలయం లోరాష్ట్ర ప్రభుత్వంమంజూరుచేసినవితంతువుపెన్షన్ కార్యక్రమం ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు,కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు..గూడూరు నియోజవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధు యాదవ్ యాదవ్ సూచనలతో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వం ద్వారా నూతన వితంతు పింఛన్ గ్రామాలలో సచివాలయం సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. అదేవిదంగా పెన్షన్ తీసుకునేందుకు వచ్చిన వారికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. కొత్తగా తీసుకునే పెన్షన్ దారులు తమ కు పెన్షన్ వచ్చేందుకు కృషి చేసిన వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపి పెన్షన్ దారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వోమూరు. కృష్ణయ్య,గుర్రం శ్రీనివాసులు,అవుల జనార్ధన్.198 బూత్ ఇంచార్జ్ కుమారి రమణా గౌడ్,ఏడుకొండలు 197 బూత్ఇంచార్జ్ యరగల.వీరయ్య,ఎస్సీ సెల్ పిట్ల అనిల్,గ్రామ ఐ టి డి పి.మల్లి. గున్నయ్య,మల్లి.శరత్.వీఆర్వో పూడి. క్రిష్టయ్య,పంచాయతీ సెక్రెటరీ సుధాకర్, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న మంత్రి ఆనం

.ఆత్మకూరు . ఆగస్టు1 శ్రీ చక్ర.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆత్మకూరు పట్టణం 20 వ వార్డు లో ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జి. సతీష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ లతో కలసి మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన స్పౌజ్ పెన్షన్లను ఆయా లబ్ధిదారులకు అందజేసి వారి ఆనందంలో మంత్రి ఆనం పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని మహిళలు మంత్రికి ఎదురేగి గుమ్మడికాయలతో దిష్టి తీసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పొందుతూ మరణించిన వారి విషయం లో స్పౌజ్ పెన్షన్లను ఈనెల నుండే అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ పేదవారి సంక్షేమానికి కట్టుబడి ప్రతినెలా ఒకటో తేదీ నాడే పెన్షన్లను అందచేస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు అని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి సి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, ఏ పి ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ఆథారిటీ బోర్డు చైర్మన్ డా. జె. శివప్రసాద్, ఆర్ డి ఒ పావని, పలువురు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# అన్నవరం దేవస్థానం వేద పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురి...

### చైర్మన్ ఐవి రోహిత్ పరామర్శ.. విద్యార్థులకు పూర్తి వైద్య సహాయం అందించాలని దేవస్థానం అధికారులకు ఆదేశం





కాకినాడ జిల్లా , అన్నవరం ఆగష్టు 01 ( శ్రీచక్ర ): అన్నవరం దేవస్థానినీ రత్నగిరిపై వేద పాఠశాలలో విద్యార్థులు గురువారం అస్వస్థతకు గురయ్యారు..అయితే గత నెలలో నాలుగు రోజుల పాటు కిర్లంపూడి సత్రంలో దత్త, పూర్ణహుతి హోమాలలో పాల్గొని... అనంతరం తిరిగి పాఠశాలకు వచ్చిన విద్యార్థులు బుధవారం స్వల్ప అస్వస్థతకు గురి అయ్యారు.. విషయాన్ని తెలుసుకున్న అధికారులు దేవస్థాన ఆసుపత్రి సిబ్బందితో వైద్య సేవలు నిర్వహించారు. అక్కడ సరైన వైద్య సేవలు అందకపోవడంతో గురువారం దేవస్థానం ఈవో వీర్ల. సుబ్బారావుతో పాటు ఆలయ విభాగ అధికారులు భాస్కరరావు, రామకృష్ణ లు హుటాహుటిన తుని ప్రభుత్వ ఆసుపత్రికి విద్యార్థులను తరలించి మెరుగైన సేవలు అందించారు...పిల్లలు మధ్యాహ్నం భోజనంలో "మిరియాల చారు" తో కూడిన ఆహారం తీసుకోవడం వలన విద్యార్థులు డిహైడ్రేషన్ కు గురయ్యారని వేదపాఠశాల సిబ్బంది చెప్పారని....దానికి అనుగుణంగా వైద్య సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. అయితే గత ఏడాది జులైలో కూడా విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో అప్పటి దేవస్థాన ఆసుపత్రి వైద్యుడితో డయేరియా అని సాకు చెప్పి విషయాన్ని దాచిపెట్టారు. కాని పాత్రికేయులు నిలదీయడంతో విచారణ చేయగా విద్యార్థులు ఉన్న ప్రాంగణంలో గడ్డి మందు స్ప్రే చేయడం వల్ల జరిగిందని తెలడంతో సిబ్బందిపై తాత్కాలిక చర్యలు తీసుకున్నారు. అలాంటి ఘటన పునరావృతం కాకుండా చూసుకుంటామని అప్పటి అధికారులు తెలిపారు. ఆ సంఘటన జరిగిన ఏడాదిలోపే అదే జూలై నెలలో మళ్ళీ అదే వేద పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురికావడం గమనార్హం.! అయితే వేద విద్యార్థుల పోషక ఆహార వస్తువులను తరలించి.. వారికి నిలువ చేసిన ఆహార పదార్థాలు అందించడంతో.. తరచూ వారి ఆరోగ్య పరిస్థితులు క్షీనిస్తున్నాయని.. దేవస్థానం అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లే విద్యార్థులకు ఇలాంటి అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయని విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారు. విద్యార్థుల పట్ల అలసత్వం వహించిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకొని.. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చూడాలని విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థులను పరామర్శించిన చైర్మన్ రోహిత్. తుని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విద్యార్థులను చైర్మన్ పరామర్శించారు. విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. చికిత్స చేస్తున్న వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పూర్తి వైద్య సహాయం అందించేలా చూడాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు.

# పి4 కార్యక్రమంలో భాగంగా దిగువ పేద వర్గాల ఆర్థిక పురోగతికి పారిశ్రామికవేత్తలు తమ వంతు సహకారం అందించాలి

### పేదరికం లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి....ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి





భీమవరం ఆగస్టు 1,( శ్రీ చక్ర)పి4 లో భాగంగా జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ పరిశ్రమల యాజమాన్యాలతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దిగువ స్థాయి పేద వర్గాల వారిని ఆర్థికంగా, బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పి4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. మార్గదర్శకులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారికి చేయూతనిస్తే వారు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. సమాజం ద్వారా సంపన్నులుగా ఎదిగిన వారు పేదలకు తమ వంతు సహాయం అందించడానికి ముందుకు రావాలని కోరారు. పేదరికం లేని సమాజాన్నితీర్చి దిద్దాలని ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా ప్రతి ఒక్కరు భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో 1,700 మంది మార్గదర్శకులు రిజిస్టర్ చేసుకొని 35 వేల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగింది అన్నారు. జిల్లాలోని సంపన్న వర్గాలు ప్రకృతి వైపరీత్యాల సమయంలో మానవతా దృక్పథంతో, సేవాభావంతో పేదలను ఆదుకునేందుకు ముందుంటారనే మంచి పేరు ఉందని, అదేవిధంగా ప్రభుత్వ పి 4 లక్ష్యసాధనకు తమ వంతు సహకారం అందించాలని ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశ్రమల యాజమాన్యాలను కోరారు. మార్గదర్శకులుగా నమోదైన వారు బంగారు కుటుంబాల వారికి కేవలం ఆర్థిక సహకారమే కాకుండా వారి అవసరత మేరకు విద్య, వైద్యం, నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగ కల్పన వంటి సహకారం అందించవచ్చు అన్నారు. బంగారు కుటుంబాల అవసరాలపై ప్రస్తుతం సర్వే జరుగుతోందని సర్వే అనంతరం సంబంధిత డేటా వెబ్ సైట్ లో పొందుపరచడం జరుగుతుందని దానిని బట్టి మార్గదర్శకులుగా రిజిస్టర్ చేసుకుని ఆయా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థిక పురోగతికి సహాయపడాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి4లో అందరూ భాగస్వాములై పశ్చిమ గోదావరి జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేవిధంగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, పారిశ్రామిక రంగం నుండి స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా నమోదై బంగారు కుటుంబాలకు అండగా నిలవాలని ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వివిధ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు స్పందిస్తూ పి4 లక్ష్యాన్ని తమ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేవిధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ నాగలింగాచార్యులు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి.స్వాతి, గోదావరి మెగా ఆక్వా ఫుడ్ పార్క్, ఆనంద మెరైన్, జయలక్ష్మి సీ ఫుడ్ స్, వాన్ బ్రి వెల్కమ్ ఫిషరీస్ వివిధ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి:జిల్లాకు కొత్తగా 3988 పింఛన్లు మంజూరు

### ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి





భీమవరం పాలకోడేరు ఆగస్టు 1 (శ్రీచక్ర )శుక్రవారం పాలకోడేరు మండలం గోరగనమూడి గ్రామంలో వృద్ధాప్య, దివ్యాంగ పింఛన్లు స్థానిక జ్ఞానానంద సీనియర్ సిటిజన్స్ ఆశ్రమంలో 15 మందికి ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితి, పిల్లల చదువులు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా లబ్ధిదారుల ఇంటిలో మంచినీటి కుళాయి, కరెంటు సౌకర్యం, డ్రైనేజీ సదుపాయం ఉన్నది లేనిది పరిశీలించి ప్రభుత్వం తరపున వారి కోరుకునే అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిండేలా వీరాస్వామి అనే యువకునకు ఐటిఐ మెకానికల్ విభాగంలో శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించాలని, గండికోట దుర్గ అనే యువతకి కుట్టు మిషన్ ఇప్పించాలని డి ఆర్ డి ఏ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పథకం కింద జిల్లాలో ఈరోజు 2,26,995 మందికి పెన్షన్ల ఉదయం 6.00 గంటల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ ప్రారంభించడం జరిగిందని, ఈ పింఛన్ల కింద జిల్లాకు 97.14 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు . ముఖ్యంగా ఆగస్టు నెల నుండి ప్రభుత్వం స్పౌజ్ పింఛన్ల కింద జిల్లాలో 3988 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం భాగస్వామి పెన్షన్లు మంజూరు పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు అన్నారు. ఒక్క గోరగనమూడి గ్రామంలో 290 మంది వివిధ పెన్షన్ దారులుకు రూ.12.13 లక్షలు అందజేస్తున్నమన్నారు. ఈసారి పెన్షన్ల పంపిణీతో పాటు సచివాలయ సిబ్బంది పి4ఫోర్ లో భాగంగా బంగారు కుటుంబాల అవసరాల గురించి కూడా సర్వే చేయడం జరుగుతోందన్నారు. పేద వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి వర్యుల ఆశయ సాధనకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఎం మురళీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో ఎన్.వి.ఎస్ రాంప్రసాద్, వీఆర్వో కే.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పి.సరళ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో జాబ్‌మేళాకు విశేష స్పందన

### తొలిరోజే 579మందికి స్పాట్లో అపాయింట్మెంట్ లెటర్లు మంత్రి ఆనంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న యువతీయువకులు నేడు కూడా జాబ్‌మేళా





ఆత్మకూరు, ఆగస్టు 1 . శ్రీ చక్ర. ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు సుమారు 90కి పైగా రాష్ట్ర, జాతీయస్థాయి కంపెనీలు పాల్గొన్నాయి.తొలి రోజే 579మందికి స్పాట్లో అపాయింట్మెంట్ లెటర్లు అందజేశారు. ఈ జాబ్‌మేళాను పూర్తిస్థాయిలో విజయవంతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి ప్రత్యేకంగా కృషిచేశారు. ప్రముఖ కంపెనీలను తీసుకురావడంతో కోఆర్డినేటర్లు కన్నన్, శ్రీనివాసన్ అవిశ్రాంతంగా శ్రమించారు. సుమారు 15రోజుల ముందు నుంచే మెగా జాబ్‌మేళాపై మంత్రి ఆనం ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా ప్రచారం చేయించారు. గ్రామాల్లో నిరుద్యోగ యువత అందరికి తెలిసేలా కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి జాబ్‌మేళా గురించి వివరించారు. దీంతో పెద్దఎత్తున జాబ్‌మేళాకు యువత తరలివచ్చారు. యువత జాబ్‌మేళాకు రావడానికి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటుచేశారు. మంచినీరు, భోజన సదుపాయం కల్పించారు. వచ్చిన ప్రతిఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. విద్యార్హతల ఆధారంగా కంపెనీలను ఎంపిక చేసుకోగా, ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇప్పటివరకు సుమారు 3వేలకు పైగా నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. శనివారం కూడా ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తారు.

## పెన్షన్ తోపాటు మొక్కలు అందించిన సర్పంచ్ సతీష్ రావు

### హాసన్ బాధలో కూటమి నేతలు ఆధ్వర్యంలో పంపిణీ

### గ్రామంలో నా ఆస్తి నా హక్కు స్వమిత్ర సర్వే పై అవగాహన





రామచంద్రపురం, ఆగస్టు 1(శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో ఇటీవల మరణించిన పెన్షన్ దారుల స్థానంలో కొత్తగా మంజూరైన విధంతువుల పెన్షన్లు పెన్షన్ దారులకకు ఆయా చోట్ల ఇంటికి వెళ్లి కూటమి నేతలు అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు,సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, కూటమి నాయకులు నాయకులు గొల్లపల్లి సుబ్బారాయుడు, చోడిశెట్టి పాండు,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వైస్ చైర్మన్ కర్రి సత్యవేణి, సెక్రటరీ సబ్బిళ్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ.నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం, రెవెన్యూ, అంగన్వాడి,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సర్పంచ్ సతీష్ రావు పెన్షన్ దారుల ఇంటి వద్ద వాళ్ళచే మొక్కలను నాటించి, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని గ్రామ ప్రజలను కోరారు. ఈసందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన నా ఆస్తి నా హక్కు స్వమిత్వ సర్వే గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ గ్రామ సభ నిర్వహించారు. మన ఆస్తి భద్రత కొరకు ఈ సర్వే ఎంతగానో దోహద పడుతుందని గ్రామస్థులు సర్వే విషయంలో సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బిళ్ల ప్రసాద్ రెడ్డి, వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు, పి ఎ సి ఎస్ డైరెక్టర్ చోడిశెట్టి వీరభద్రరావు వార్డ్ సభ్యులు,సచివాలయం సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి బతుకులకు ఆసరా ఎన్టీఆర్ భరోసా

### దేశంలో అత్యధిక పింఛన్లు ఇచ్చేది కూటమి ప్రభుత్వం ఒక్కటే



రామచంద్రపురం, ఆగస్టు 1(శ్రీచక్ర)నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా, కొత్త స్పాంజ్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన అధికారులతో కలిసి పాల్గొన్నారు. స్థానిక చప్పిడివారి సావరంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలో కొత్తగా మంజూరైన స్పౌజ్ పింఛన్లు పంపిణీతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారన్నారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, ఎంపీడీవో పద్మజ్యోతి, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నాఫ్తాలిన్ వ్యాన్ బోల్తా?

### అధికారుల అప్రమత్తం

అంబేద్కర్ కోనసీమ ,తాటిపాక ఒ.ఎన్.జి.సి ప్లాంట్ నుండి కలకత్తా వెళుతున్న నాఫ్తాలిన్ ట్యాంకర్ ముమ్మిడివరంలో బోల్తా పడింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని దొమ్మేటి వారిపాలెం వద్ద రోడ్డు పక్కన ఉన్న గోతిలోకి పడిపోయింది. 35 వేల లీటర్లతో ఉన్న ఈ ట్యాంకర్లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు లిక్విడ్ ఉండటంతో అధికారులు అప్రమత్తమైయారు. వంద 100 మీటర్ల పరిధిలో గ్రామస్థులను వారి ఇళ్ల నుండి ఖాళీ చేయించారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారిని అప్రమత్తం చేసారు. ముమ్మిడివరం పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

## పట్టణంలో 76 నూతన వితంతు పెన్షన్లు పంపిణీ

### 3 లక్షల 4 వేలు అధికారులు , నేతలు,అందజేత





రామచంద్రపురం, ఆగస్టు 1 (శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో నూతనంగా 76 వితంతు పెన్షన్లు మంజూరు కాగా వాటికి మూడు లక్షల నాలుగు వేల రూపాయలు ఆయా చోట్ల పంపిణీ చేసినట్లు పురపాలక కమిషనర్ కె.వి.ఆర్.ఆర్ రాజు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు ఈ మేరకు శుక్రవారం సామాజిక పింఛన్ల పంపిణీ లో భాగంగా ఆగష్టు నెల పింఛన్లను పట్టణములోని అన్నీ వార్డులలో సచివాలయం సిబ్బందిచే పంపిణీ చేయుట జరిగిందని పేర్కొన్నారు ఇందులో క్రొత్తగా 76 వితంతు పింఛన్లలకు గాను రూ.304000 రూపాయలు ప్రభుత్వము మంజూరు చేసిందన్నారు. మంజూరయిన వితంతు పింఛన్లను సంభదిత పింఛను ధారులకు చప్పిడివారి సావరం నందు గల 7వ సచివాలయం పరిధిలో 8 మంది పింఛను ధారులకు పంపిణీ చేయుట జరిగిందని అన్నారు. పంపిణీ కార్యక్రమం నందు మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి , మంత్రి తండ్రి శ్రీ వాసంశెట్టి సత్యం , 14వ వార్డు కౌన్సిలర్ బాసిన నాగమణి ,15వ వార్డు కౌన్సిలర్ పోతంశెట్టి వెంకట శ్యామలత ,16వ వార్డు కౌన్సిలర్ పెంటపాటి దేవి ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటుగా మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్ ఆర్ రాజు , అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్ , మున్సిపల్ సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు.

## శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు



తిరుమల, ఆగస్టు1, తిరుమలలో వసతి సమస్యను అధిగమించేందుకు టీటీడీ ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. భక్తులకు వసతి ఇబ్బందులు రాకుండా ఎన్నో చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకుంటుంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు చేస్తూ ఈ మేరకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారిని శ్రీవాణి టికెట్లను కొనుగోలు చేసి స్వామి వారి దర్శనం చేసుకునే భక్తులకు వసతి సమస్య రాకుండా ప్రయత్నిస్తోంది. శ్రీవాణి దర్శన సమయాల్లో మార్పు చేయాలని నిర్ణయించింది.ప్రస్తుతం ఉదయం 10 గంటలకు ఉన్న దర్శన సమయాన్ని సాయంత్రం 4.30 గంటలకు మార్పు చేసింది. ఏ రోజుకు ఆ రోజు శ్రీవాణి దర్శన టికెట్ల జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆఫ్ లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు పొందే భక్తులకు అదే రోజు దర్శనం కల్పించనుంది. తిరుమలలో దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది. తిరుమలలోని గోకులం గెస్ట్ హౌస్ లో అధికారులతో సమావేశం నిర్వహించిన టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.తిరుమలలో వసతి గృహాలపై భారం తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్న టిటిడి.. ఆగస్టు 1 నుంచి నూతన విధానం అమలు చేయనుంది. తిరుమలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవాణి టికెట్లను జారీ చేయనుంది. రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు దర్శన టికెట్లు జారీ చేయనుంది. తిరుమలలో ఆఫ్ లైన్ ద్వారా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తున్న టీటీడీ ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా ఆక్టోబర్ 31 వరకు ఆన్ లైన్ లో శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు మాత్రం యథావిధిగానే ఉదయం 10 గంటలకే దర్శనానికి అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. నవంబర్ 1వ నుండి ఆఫ్ లైన్, ఆన్ లైన్ శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద సాయంత్రం 4.30 లకు రిపోర్టింగ్ సమయం కేటాయిస్తోంది. శ్రీవాణి టికెట్ ల ద్వారా టిటిడి కి రోజు రూ. కోటిన్నర ఆదాయం వస్తుండగా ఏటా దాదాపు రూ. 500 కోట్లు వస్తోంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పు పై తీసుకున్న నూతన విధానం ఆగస్టు ఒకటి నుంచి 15 వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని టిటిడి భావిస్తోంది.ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం వల్ల శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారుగా 3 రోజుల సమయం పడుతున్నట్లు టీటీడీ గుర్తించింది. దీంతో వసతిఇబ్బంది, సమయం వృధా కాకుండా ఉండేందుకు కొత్త ఆలోచనకు టీటీడీ శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. నూతన విధానం తో భక్తులకు త్వరగా శ్రీవారి దర్శనం చేసుకునే వెసులుబాటు కలుగుతోందని భావిస్తోంది.

## నో బిజినెస్ అంటున్న వేమిరెడ్డి



నెల్లూరు, ఆగస్టు1, ఆయన నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకూ ఆయనకు ఎలాంటి రాజకీయ వాసనలు లేవు. అందరి వారిగా ఉంటూ వచ్చిన వారు. కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా 2019లో వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విబేధించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఒకప్పుడు వైసీపీలో ఆయన ప్రత్యర్థులుగా ఉన్నవారు..ఇప్పుడు వేమిరెడ్డి టీడీపీ ఉండటంతో డైరెక్ట్ అటాక్‌కు దిగుతూ అలిగేషన్స్ చేస్తున్నారు ఎంపీ గారు నొచ్చుకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో అంగబలం, అర్థబలం రెండూ జతకలసి టీడీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి టార్గెట్ అయ్యారు. వైసీపీలో ఒకనాటి ప్రత్యర్థులంతా ఇప్పుడు ఆయనకు ఎదురు నిలిచి సవాల్ చేస్తుండటంతో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ ఎంపీగారు..పెద్ద డెసిషనే తీసుకున్నారట.అలిగేషన్స్ ఎక్కువైపోవడంతో నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 400 కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీ పెట్టాలనుకున్న ఆలోచనను విరమించుకున్నట్లు ప్రకటించారు. 400 కోట్ల రూపాయల పెట్టుబడితో క్వార్జ్ ఫ్యాక్టరీ పెట్టి వెయ్యి మందికి ఉపాధి కల్పించాలని అనుకున్నానని, ప్రభుత్వాన్ని అనుమతులు అడిగానని చెప్పుకొచ్చారు. అక్రమ మైనింగ్ లేకుండా న్యాయబద్ధంగా క్వార్జ్ పరిశ్రమ నెలకొల్పాలని అనుకున్నట్లు చెప్తున్నారు.సొంత డబ్బుతో సేవ చేస్తుంటే తనపైనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన వాపోయారు. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదంటున్న ఆయన..ఎవరన్నా ఆసక్తి ఉన్న వాళ్ళు ఫ్యాక్టరీ పెట్టాలని వస్తే వారికి సహకరిస్తానంటున్నారు. అంతేకాదు క్వార్జ్ అంశంలోకి తనను లాగితే వాళ్ళ ఖర్మకి వదిలేస్తున్నా అని స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. మాటలు పడలేకే క్వార్జ్ బిజినెస్‌ను ఆపేస్తున్నట్లు ప్రకటించేశారు. వేమిరెడ్డి ఒక్కసారి గరం గరమై..నో బిజినెస్ అంటూ చేసిన వ్యాఖ్యలు సెన్సేషన్ అవుతున్నాయి. ఆయన స్వపక్షంలోని ఎదుటి పక్షంలోని ప్రత్యర్థులు అందరికీ ఒకే మాటతో జవాబు చెప్పారా అన్న చర్చ సాగుతోంది.ఏ పార్టీతో సంబంధం లేకుండా బిజినెస్ చేసినప్పుడు అంతా బానే ఉంటుంది. ఏదైనా ఒక పార్టీకి దగ్గరగా ఉన్నప్పుడు లేక ఏదైనా ఓ పార్టీలో ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నప్పుడే సమస్య వచ్చి పడుతుంది. వేమిరెడ్డికి ఎంత మంచి వ్యాపారవేత్త అని పేరున్నా..సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తున్నారని గుర్తింపు ఉన్నా.. కామన్. వైసీపీలోఉన్నప్పుడు టీడీపీ ఆయనను టార్గెట్ చేయొచ్చు.ఇప్పుడు ఆయన టీడీపీలో ఉన్నారు కాబట్టి వేమిరెడ్డి టార్గెట్‌గా వైసీపీ ఆరోపణలు చేస్తుంది. కానీ వేమిరెడ్డి టీడీపీ ఎంపీగా ఉంటూ..తనపై వస్తున్న ఆరోపణలు తట్టుకోకపోవడం చర్చకు దారితీస్తోంది. వ్యాపారవేత్తగా ఉన్నప్పుడు అన్ని పార్టీలతో మంచి రిలేషన్స్ ఉంటాయి. కానీ రాజకీయ రంగు అంటించుకుంటేనే విమర్శలు, ఆరోపణలు కామన్. జన్యూన్‌గా క్వార్ట్జ ఫ్యాక్టరీతో ప్రజలకు ఉపాధి కల్పించాలనుకున్నా..వైసీపీ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పే ప్రయత్నం చేయొచ్చు

## లివరీ దుప్పట్లుపై మజూరీ పెంపుకు చేనేత కార్మికులు హర్షం

### ప్రభుత్వానికి కృతజ్ఞతలు చైర్మన్ సత్య ప్రకాష్



రామచంద్రపురం,ఆగస్టు 1 (శ్రీచక్ర)చేనేత కార్మికులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు లివరీ దుప్పట్ల మజూరు పెంచడం పట్ల చేనేత కార్మిక సంఘాలు వర్షం వ్యక్తం చేశాయి ఈ మేరకు శుక్రవారం లివరి చేనేత కార్మిక సంఘాల ఫెడరేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ దొంతంశెట్టి సత్య ప్రకాష్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళిశాఖామాత్యులు సబిత గతంలో చేనేత కార్మిక సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు లివరీ దుప్పట్ల మజూరీ రు.100/-లకు పెంపుచేసి గత నెల బకాయిలను కూడా చెల్లించుటకు ఆఫ్కో, మంగళగిరి నుండి ఆదేశాలు అందాయన్నారు. ఈ పెంపును రాష్ట్రంలోని లివరీ సంఘాలన్నీ అమలు చేయుట జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ పెంపుదల కారణంగా కుటుంబానికి సుమారు 2, వేల రూపాయల నుండి రు.3, వేల రూపాయల వరకు నెలకు ఆధాయం పెరుగనుందనిఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా చేనేత జౌళిశాఖామంత్రి సభిత , చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం నిమిత్తం కృషి చేస్తున్న స్థానిక మంత్రి వాసంశెట్టి సుభాష్ , చేనేత కమిషనర్ రేఖారాణి లకు ఈసందర్భంగా ఆయన చేనేత కార్మిక సంఘాలు తరపున కృతజ్ఞతలుతెలియజేసారు. అలాగే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి చేనేత కార్మికులు ఈసందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 7వ తేదీన చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని చేనేతలందరూ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చైర్మన్ సత్యప్రకాష్ పేర్కొన్నారు..

## ఏపీ టెన్త్ పరీక్షా విధానంలో మార్పులు

విజయవాడ, ఆగస్టు1, సీపీబీఎస్.. ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం అమలులోకి తెచ్చింది. ఏడాదిరి రెండుసార్లు పరీక్షలు నిర్వహిస్తుంది. అందులో ఏది ఎక్కువ మార్కులు వస్తే వాటినే పరిగనణలోకి తీసుకుంటారు. సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగానే రాష్ట్రాలు సిలబస్ రూపొందిస్తున్నాయి. పాఠ్యాంశాల బోధన, పరీక్షల నిర్వహణ చేస్తున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పదో తరగతి పరీక్షల విధానంలో మార్పులు చేసింది. ఈమేరకు 2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షల కోసం ప్రశ్నపత్రాల బ్లూ ప్రింట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త బ్లూ ప్రింట్ విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, విశ్లేషణాత్మక నైపుణ్యాలను పరీక్షించేలా రూపొందించబడింది. బట్టీ చదువులకు బదులు.. విద్యార్థుల అవగాహన స్థాయిని మెరుగుపరిచే ప్రశ్నలకు ప్రాధాన్యం ఇచ్చారు.కొత్త మోడల్ పేపర్లు విద్యార్థుల సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించేలా రూపొందించబడ్డాయి. ఈ ప్రశ్నలు విద్యార్థులు తమ జ్ఞానాన్ని వాస్తవ పరిస్థితులకు అన్వయించేలా, సమస్యలను విశ్లేషించి పరిష్కరించేలా ఉంటాయి. సైద్ధాంతిక పాఠాలను వాస్తవ జీవిత సందర్భాలతో అనుసంధానించే ప్రశ్నలు, ఓపెన్?ఎండెడ్ ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి. ఇది విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచన, నిర్ణయాధికారాన్ని పెంపొందిస్తుంది.విద్యాశాఖ పేర్కొన్నట్లుగా, ఈ మార్పులు విద్యార్థుల పనితీరు ఆధారిత అవగాహనను పెంచడానికి ఉద్దేశించబడ్డాయి. సంప్రదాయ పరీక్షా విధానంలో ఎక్కువగా గుర్తుంచుకోవడంపై దృష్టి ఉండగా, కొత్త విధానం విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, సమస్యా పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడింది. ఈ మార్పులు విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.ఈ కొత్త విధానం ఉపాధ్యాయులు, విద్యార్థులకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతుంది. ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను సృజనాత్మక ప్రశ్నలకు అనుగుణంగా మార్చుకోవాలి. అదే సమయంలో, విద్యార్థులు సంప్రదాయ రాత పరీక్షలకు బదులు విశ్లేషణాత్మకంగా ఆలోచించే విధానాన్ని అలవర్చుకోవాలి. ఈ మార్పులు విద్యా వ్యవస్థలో నాణ్యతను పెంచడంతోపాటు, విద్యార్థులను ఆధునిక పోటీ ప్రపంచానికి సిద్ధం చేస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.

## గుంతకల్లు, గుత్తి స్టేషన్లలో సిగ్నలింగ్ క్యాబిన్

అనంతపురం, ఆగస్టు1, అనంతపురం జిల్లా గుంతకల్లు, గుత్తి రైల్వే జంక్షన్‌లకు మహర్దశ పట్టనుంది. త్వరలోనే అధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు కానుంది. ఇది కనుక పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైళ్లు.. రైల్వేస్టేషన్లలో నిర్దేశిత సమయానికే బయల్దేరుతాయని అధికారులు చెప్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఎదురుచూపులు తప్పుతాయంటున్నారు. అలాగే అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ వ్యవస్థ కంప్యూటర్ల ద్వారా నడుస్తుందని.. దీంతో రైలు ప్రమాదాలు నివారించవచ్చని చెప్తున్నారు. అయితే ఇది అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.చుక్ చుక్ రైలు.. అతనెవరో సినీ రచయిత అన్నట్లుగా మధ్యతరగతి కుటుంబానికి ఓ నేల విమానం.. అలాగే ఈ రైలు జీవిత కాలం లేటు అని కూడా అతని సహచర రచయిత ఎవరో అన్నట్లు గుర్తు.. ఎవరెన్ని విధాలుగా పొగిడినా, తెగిడినా.. రైలంటే ఓ ఎమోషన్.. రైలు ప్రయాణమంటే ఓ అనుభవం.. అది మంచిగా అయినా, ఇబ్బందికరంగా అయినా.. అ అందించేందుకు భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూనే ఉంటుంది. సువిశాల భారతదేశంలో కోట్లాది మంది జనం ప్రయాణించే రైలును మరింత ఉన్నతంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపడుతోంది.

# స్పోర్ట్స్ న్యూస్

# అంపైర్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహం

ఓవెల్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ ఐదో టెస్టు జరుగుతోంది. టాస్ ఓడి టీమ్ఇండియా బ్యాటింగ్‌కు దిగగా.. 23 ఓవర్ల వద్ద వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను కొద్దిసేపు ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయానికి భారత్ స్కోరు 72/2 గా ఉండగా.. క్రీజులో సాయి సుదర్శన్ (25లి), శుభ్‌మన్ గిల్ (15లి) ఉన్నారు.అయితే ఈ మ్యాచ్‌లో జరిగిన ఓ సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శలు గుప్పిస్తుంది. ఆన్‌ఫీల్డ్ అంపైర్లలో ఒకరైన కుమార్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఇప్పుడు నెట్టింట



దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంగ్లాండ్ అడగబోతున్న రివ్యూకి ఆ అంపైర్ ముందే సైగలు చేయడమే దానికి ప్రధాన కారణం.ఇంగ్లాండ్ బౌలర్ జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్‌లో రెండో బంతిని సాయి సుదర్శన్ ఆడాడు. ఇన్‌స్వింగ్ యార్కర్‌గా వచ్చిన ఈ బంతిని డిఫెండ్ చేసుకోబోయి టీమ్ఇండియా బ్యాటర్ సాయి సుదర్శన్ కింద పడిపోయాడు. అయితే అప్పటికే ఆ బంతి బ్యాటును తాకింది. దాన్ని గమనించని బౌలర్, ఇతర ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అయితే అదే సమయంలో అంపైర్ గా వ్యవహరిస్తున్న కుమార్ ధర్మసేన.. 15 సెకన్ల రివ్యూ సమయం అవ్వకముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లకు సైగలు చేస్తూ హింట్ ఇచ్చాడు.ఆ బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తాకిందని చేతి వేళ్లతో బౌలర్ జోష్ టంగ్‌కు సిగ్నల్ ఇచ్చాడు. దీంతో ఇంగ్లాండ్ జట్టు ఆ బంతికి రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఆ బంతికి ఇంగ్లాండ్ ఆటగాళ్లు రివ్యూ కోరితే వాళ్లకు ఓ రివ్యూ పోయేది. అయితే ఈ క్రమంలో ఇంగ్లాండ్ రివ్యూ కోల్పోకుండా అంపైర్ కాపాడడని నెటిజన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయ్యింది.

# టెస్టు ఫార్మాట్ లో రాణించిన కరుణ్ నాయర్



భారత క్రికెట్‌లో ఒకప్పుడు తారాజువ్వలా దూసుకొచ్చి అంతలోనే తెరమరుగైన క్రికెటర్ కరుణ్ నాయర్ సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టెస్టు ఫార్మాట్?లో సత్తా చాటాడు. ఓవల్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్‌లో 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన నాయర్, భారత్‌కు దన్నుగా నిలిచాడు. దాదాపు దశాబ్దం క్రితం ఇంగ్లండ్‌పై చేసిన అజేయ ట్రిపుల్ సెంచరీ తర్వాత, టెస్టుల్లో అతని మొదటి 50ం స్కోరు ఇదే కావడం విశేషం. అంటే సరిగ్గా 3,148 రోజుల నిరీక్షణ తర్వాత కరుణ్ నాయర్ యాభైకి పైగా పరుగులు చేయడం ఇప్పుడే కావడం గమనార్హం.ఈ సిరీస్‌లోని మొదటి మూడు టెస్టుల్లో కరుణ్ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. మొదటి టెస్టులో ఓ ఇన్నింగ్స్?లో ఏకంగా డకౌట్ అయ్యాడు, మరో ఇన్నింగ్స్ లో 20 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 31, 26 పరుగులు చేశాడు. మూడో టెస్టులో 40 పరుగులు చేసి కొంత ఆశలు రేపినప్పటికీ, తర్వాతి ఇన్నింగ్స్‌లో 14 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో నాలుగో టెస్టుకు అతన్ని జట్టు నుంచి తప్పించారు. అయితే, చివరిదైన ఐదో టెస్టుకు మళ్లీ అతనికి అవకాశం దక్కింది, ఈసారి అతను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అద్భుతమైన హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు.మామూలు పరిస్థితుల్లో ఆడితే కరుణ్ నాయర్ అర్ధ సెంచరీకి ఇంత ప్రాముఖ్యం లభించేది కాదు. ఓవల్ పిచ్ పచ్చగా, బౌలర్లకు అనుకూలంగా ఉన్న పరిస్థితుల్లో, పైగా మబ్బులు కమ్మేసిన వాతావరణంలో బ్యాటింగ్ చేయడం భారత బ్యాట్స్‌మెన్‌లకు సవాలుగా మారింది. భారత జట్టు 83/3 తో కష్టాల్లో ఉన్నప్పుడు కరుణ్ నాయర్ క్రీజులోకి వచ్చాడు. తన అనుభవాన్ని రంగరించి బ్యాటింగ్ చేస్తూ 98 బంతుల్లో 52 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 బౌండరీలు ఉన్నాయి. జట్టు స్కోరు 200 దాటడంలో, వాషింగ్టన్ సుందర్‌తో కలిసి 51 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంలో నాయర్ కీలక పాత్ర పోషించాడు. పిచ్ కఠినంగా ఉండటం, ఒకవైపు వికెట్లు పడిపోతున్న సమయంలో ఇంగ్లాండ్ బౌలర్లకు ఎదొరొడ్డి 52 పరుగులతో అజేయంగా నిలవడంతో మొదటి రోజు ఆటలో కరుణ్ ప్రత్యేకంగా నిలిచాడు.2016 డిసెంబర్ 19న చెన్నైలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో కరుణ్ నాయర్ అద్భుతమైన అజేయ 303 పరుగులు చేశాడు. అది అతని టెస్టు కెరీర్‌లో కేవలం మూడో టెస్టు మాత్రమే. ఆ ఇన్నింగ్స్‌లో 32 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో భారత బ్యాట్స్‌మెన్‌గా నాయర్ చరిత్ర సృష్టించాడు. ఆ సమయంలో కరుణ్ నాయర్?పై టీమిండియా ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఆ స్థాయిలో మళ్లీ ప్రదర్శన చేయలేకపోయాడు. తర్వాత అతని ఫామ్ కూడా పడిపోయింది. జట్టులో అతనికి చాలాసార్లు అవకాశం ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. దీంతో అతను జట్టు నుంచి దూరమయ్యాడు. ఆ తర్వాత సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు భారత టెస్టు జట్టుకు దూరమయ్యాడు.జాతీయ జట్టుకు దూరమైనప్పటికీ, కరుణ్ నాయర్ దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించాడు. 2023-24 దేశీయ సీజన్‌కు ముందు కర్ణాటక నుంచి విదర్భకు మారిన తర్వాత అతని కెరీర్ కాస్త గాడినపడింది. 2023-24 సీజన్‌లో అతను 10 మ్యాచ్‌లలో 690 పరుగులు చేశాడు. ఆ తర్వాత 2024-25 రంజీ ట్రోఫీలో మరింత మెరుగ్గా రాణించి 9 మ్యాచ్‌లలో 863 పరుగులు సాధించాడు. రంజీ ఫైనల్‌లో కేరళపై సెంచరీ చేసి విదర్భకు మూడో రంజీ ట్రోఫీ అందించడంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో దాదాపు ఎనిమిది సంవత్సరాల తర్వాత కరుణ్ నాయర్‌కు ప్రస్తు ఇంగ్లాండ్ టూర్?లో చోటు దక్కింది.33 ఏళ్ల కరుణ్ నాయర్ ఇప్పటివరకు భారత జట్టు తరపున 9 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు (ఓవల్ టెస్ట్‌ను మినహాయించి). ఈ 9 టెస్టుల్లో 13 ఇన్నింగ్స్‌లలో అతను 505 పరుగులు చేశాడు, ఇందులో ఒక ట్రిపుల్ సెంచరీ ఉంది. అతని టెస్ట్ కెరీర్ సగటు సుమారు 38.84. టెస్ట్ క్రికెట్‌తో పాటు, కరుణ్ భారత్ తరపున 2 వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు కూడా ఆడాడు. ఇందులో 46 పరుగులు సాధించాడు. దేశీయ క్రికెట్‌లో కర్ణాటక తరపున అతను అసాధారణ ప్రదర్శన చేశాడు, ముఖ్యంగా రంజీ ట్రోఫీలో స్థిరమైన స్కోరింగ్‌తో తన సత్తా చాటాడు. 8 సంవత్సరాల విరామం తర్వాత, లీడ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌తో అతను భారత టెస్ట్ జట్టులోకి తిరిగి ప్రవేశించాడు.

# వరుసగా విఫలమౌతున్న జైస్వాల్

తన తొలి ఆస్ట్రేలియా పర్యటనలో యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. అలాంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్ పర్యటనలో కూడా యువ భారత ఓపెనర్ నుంచి ఇలాంటి ప్రదర్శన ఆశించారు. దీనికి తోడు, జైస్వాల్ కూడా ఇలాంటి ఆరంభాన్ని పొంది మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. కానీ ఆ తర్వాత, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏం లేదు. ఇప్పుడు, జైస్వాల్ ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో కూడా సింగిల్ డిజిట్‌కే అలసిపోయాడు. ఈ విధంగా, ఈ సిరీస్‌లో ఆరోసారి, అతను 50 కంటే తక్కువ స్కోరుకే ఔటయ్యాడు. కానీ, అతను 7వ సారి కూడా అదే విధంగా ఔట్ కావడం జట్టు ఆందోళనలను పెంచింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో చివరి మ్యాచ్ జులై 31న ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లోనూ టాస్ ఓడిన టీం ఇండియా ముందుగా బ్యాటింగ్ ప్రారంభించింది. కానీ ఈసారి కూడా టీం ఇండియాకు మంచి ఆరంభం లభించలేదు. నాల్గవ ఓవర్ లో జైస్వాల్ ను గస్ అట్కిన్సన్ ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి జట్టుకు తొలి షాక్ ఇచ్చాడు. ఈ ఇన్నింగ్స్ లో జైస్వాల్ మరోసారి టీం ఇండియాకు భారీ ఆరంభం ఇవ్వలేకపోయాడు. ఎందుకంటే, అతను కేవలం 2 పరుగులకే ఔటయ్యాడు.ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ సెంచరీ చేశాడు. తర్వాతి మ్యాచ్‌లో కూడా జైస్వాల్ ఇలాంటి



ప్రదర్శన చేస్తాడని ఊహించారు. కానీ, తర్వాతి 8 వరుస ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ బ్యాటింగ్‌తో కేవలం 2 అర్ధ సెంచరీలు మాత్రమే చేశాడు. 4 సార్లు సింగిల్ ఫిగర్‌కు అవుట్ అయ్యాడు. వీటిలో, జైస్వాల్ 2 సార్లు తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. మొత్తం మీద, ఈ సిరీస్‌లో అతని స్కోర్లు వరుసగా 101, 4, 87, 28, 13, 0, 58, 0, 2గా ఉన్నాయి.తక్కువ స్కోరు మాత్రమే కాకుండా, ఈ సిరీస్‌లో జైస్వాల్‌ను ఔట్ చేసిన విధానం కూడా ప్రశ్నలను లేవనెత్తింది. వాస్తవానికి, జైస్వాల్ ఈ సిరీస్‌లోని 9 ఇన్నింగ్స్‌లలోనూ వికెట్ సమర్పించుకున్నాడు. వాటిలో 7 ఇన్నింగ్స్‌లలో అతను అదే లోపానికి బలి అయ్యాడు. నిజానికి, కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అయిన జైస్వాల్, వికెట్ చుట్టూ తిరిగినప్పుడల్లా %వాదీఔ% లేదా స్లిప్‌లో క్యాచ్ అయ్యాడు. దీని అర్థం జైస్వాల్ బలహీనత ఇంగ్లాండ్‌లో బాగా తెలిసింది. అందువల్ల, రాబోయే రోజుల్లో ఈ లోపాన్ని సరిదిద్దడం జైస్వాల్‌కు సవాలుగా ఉంటుంది.

# శుభ్‌మన్ గిల్ ఆల్ టైమ్ రికార్డ్



లండన్ ఓవల్? టెస్టులో టీమ్ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్?లో తొలి మ్యాచ్ నుంచి ఫుల్ ఫామ్?లో ఉన్న గిల్ తాజాగా ఐదో టెస్టులో 46ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు. ఐదో టెస్టు తొలి రోజు మ్యాచ్?లో గిల్ లంచ్ బ్రేక్ సమయానికి (15) పరుగులు చేశాడు. దీంతో ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత కెప్టెన్?గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలోనే మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ రికార్డ్ బ్రేక్ చేశాడు. ప్రస్తుతం గిల్ ఈ సిరీస్?లో 743 పరుగులు చేశాడు. గతంలో ఈ లిస్ట్?లో సునీల్ గావస్కర్ 732 పరుగులతో టాప్?లో ఉన్నాడు. 1978-79లో వెస్టిండీస్?పై గావస్కర్ ఈ స్కోర్ సాధించాడు. దీంతో దాదాపు 46ఏళ్లుగా గావస్కర్ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన కెప్టెన్?గా కొనసాగుతూ వచ్చాడు. తాజా సిరీస్?లో గిల్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. కాగా, ఈ సిరీస్?లో గిల్ ఇప్పటికే 743 పరుగులు చేశాడు. 9 ఇన్నింగ్స్?ల్లో 92.88 సగటుతో గిల్ ఈ గణాంకాలు నమోదు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. అలాగే ఈ సిరీస్?లో టాప్ స్కోరర్?గానూ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన టీమ్ఇండియా ప్లేయర్లలో గావస్కర్ 774 పరుగులతో టాప్?లో ఉన్నాడు. ఈ మ్యాచ్?లోనే గిల్ ఈ రికార్డు కూడా బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. టెస్టు హిస్టరీలో సింగిల్ సిరీస్?లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్?పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్?మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుత సిరీస్?లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్?కు ఛాన్స్ ఉంది.ఈ సిరీస్?లో ఇప్పటిదాకా గిల్ 743లి పరుగులు చేశాడు. మరో 231 పరుగులు చేస్తే, గిల్ వరల్డ్ రికార్డ్? బ్రేక్ చేసిన బ్యాటర్ అవుతాడు. ఈ మ్యాచ్?లో ఇంకో రెండు ఇన్నింగ్స్?లు ఆడాల్సి ఉంది. రెండో ఇన్నింగ్స్?ల్లోనూ భారీ ఇన్నింగ్స్ ఆడితేనే గిల్?కు ఆ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. మరి గిల్ ఏం చేస్తాడో చూడాలి!ప్రస్తుత సిరీస్?లో గిల్ శతకాల మోత మోగిస్తున్నాడు. ఇటీవల మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు రెండో ఇన్నింగ్స్?లో సెంచరీతో రాణించారు. ఈ సిరీస్?లో గిల్?కు అది నాలుగో శతకం. తొలి టెస్టులో శతకం బాదగా, ఎడ్జ్?బాస్టన్ టెస్టులో (269 పరుగులు, 161 పరుగులు) రెండు సెంచరీలు నమోదు చేశాడు. దీంతో క్రికెట్ ద్వైపాక్షిక టెస్టు సిరీస్?లో అత్యధిక సెంచరీలు బాదిన కెప్టెన్?గా దిగ్గజాలు సునీల్ గావస్కర్, డాన్ బ్రాడ్?మన్ ?మన్ రికార్డును సమం చేశాడు.

# 224పరుగులకు ఆలౌటైన టీమిండియా

## అర్ధ సెంచరీతో ఆదుకున్న కరుణ్ నాయర్

## 5/33తో రాణించిన గస్ అట్కిన్సన్ ఫైఫర్


ఇంగ్లాండో తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో టీమిండియా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. సవాలు విసిరే ఈ పిచ్ పై శుక్రవారం రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే తొలి ఇన్నింగ్స్ లో 69.4 ఓవర్లలో 224పరుగులకు ఆలౌటైంది. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ అర్ధ సెంచరీ (109 బంతుల్లో 57, 8 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లీష్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ ఫైఫర్ (5/33)తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ లోనే చోటులో దక్కించుకున్న కరుణ్.. జట్టులో ఏకైక ఫిఫ్టీతో తన స్థానానికి న్యాయం చేశాడు. మరోవైపు ఈ మ్యాచ్ కు గాయం కారణంగా క్రిస్ వోక్స్ దూరమయ్యాడు. టెయిలెండర్లు త్వరగా ఔటయ్యే బలహీనతను టీమిండియా మరోసారి ప్రదర్శించింది. శుక్రవారం రెండోరోజు ఉదయం 204/6 తో తొలి ఇన్నింగ్స్ ను కొనసాగించిన భారత్ మరో 20 పరుగులు జోడించి మిగతా నాలుగు వికెట్లను కోల్పోయింది. 218 పరుగుల వద్ద కరుణ్ ను జోష్ టంగ్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత గస్ అట్కిన్సన్ త్వరగా మూడు వికెట్లను తీసి, ఫైఫర్ ను నమోదు చేశాడు. వరుసగా వాషింగ్టన్ సుందర్ (26), మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ లను డకౌట్ చేశాడు. దీంతో ఓ మాదిరి స్కోరుకే టీమిండియా పరిమితమైంది. ఈ వికెట్ పై 280 పరుగుల యావరేజీ స్కోరు కాగా, టీమిండియా ఆ మార్కును దాటలేక పోయింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ లైనప్ లో ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగింది. మహ్మద్ సిరాజ్ వరుసగా సిరీస్ లో ఐదో టెస్టు ఆడుతుండగా, ప్రసిధ్, ఆకాశ్ దీప్ రీ ఎంట్రీ ఇచ్చారు. కేవలం ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగుతుండటంతో వీలైనంత త్వరగా వికెట్లను తీయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్లు నాలుగేసి మార్పులతో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కాంబోజ్, జస్ ప్రీత్ బుమ్రా ల స్థానాల్లో ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్, ప్రసిధ్, ఆకాశ్ దీప్ బరిలోకి దిగుతున్నారు. ఇక ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్ బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, బ్రైడెన్ కార్స్, లియామ్ డాసన్ లు ఈ మ్యాచ్ కు దూరమయ్యారు. వారి స్థానాల్లో జాకబ్ బెతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, జామీ ఒవర్టన్ లు జట్టులోకి వచ్చారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.



# కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశా


## వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశానని వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తెలిపాడు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఓటమి కోహ్లీ తట్టుకోలేకపోయాడని గుర్తు చేసుకున్నాడు. కోహ్లీతో పాటు జట్టులోని ఆటగాళ్లంతా కన్నీటి పర్యంతమయ్యారని చెప్పాడు. ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఈ ప్రపంచకప్‌లో అసాధారణ ప్రదర్శనతో సెమీస్ చేరిన భారత్.. తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్ రెండు రోజుల పాటు జరగ్గా.. టీమిండియా గెలుపు కోసం జడేజా, ధోనీ ఆఖరి వరకు పోరాడారు. కానీ చివర్లో ధోనీ రనౌట్‌గా వెనుదిరిగడంతో టీమిండియాకు ఓటమి



తప్పలేదు. ఆ పరాజయాన్ని భారత అభిమానులు కూడా జీర్ణించుకోలేకపోయారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చాహల్.. ఈ మ్యాచ్‌ను గుర్తు చేసుకున్నాడు. '2019 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా ఓటమి తట్టుకోలేక కోహ్లీ కన్నీటి పర్యంతమయ్యాడు. అతనే కాదు జట్టులోని ఆటగాళ్లంతా ఏడ్చారు. నేనే చివరిగా క్రీజులో నుంచి వచ్చా. కోహ్లీని దాటి ముందుకెళ్తుంటే అప్పటికే అతని కళ్లలో నీళు తిరిగాయి. ధోనీకి అదే ఆఖరి మ్యాచ్. ఆ క్షణమే బౌలింగ్‌లో నేను 15 పరుగులు తక్కువగా ఇవ్వాల్సిందని అనిపించింది. నేను ఇంకొంచెం ఉత్తమంగా బౌలింగ్ చేసి ఉంటే బాగుండేదనిపించింది.'అని చాహల్ పేర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో చాహల్ 10 ఓవర్లో 63 పరుగులిచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఈ ఓటమి కారణంగా విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఒక్క ఐసీసీ టైటిల్‌ను అందించలేకపోయాడు. అతని సారథ్యంలో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసింది. అతని సారథ్యంలో టీమిండియా 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ చేరడం, 2019 వన్డే ప్రపంచకప్ సెమీస్, డబ్ల్యూటీసీ 2021 ఫైనల్ చేరింది. కానీ తృటిలో టైటిల్ అందుకోలేకపోయింది. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ.. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.

# ఆత్మహత్యలతో! తగ్గుతున్న స్త్రీల శాతం



ఇటీవల కాలంలో ఎక్కడ చూసినా, చదివినా స్త్రీ ఆత్మహత్యల విషయాన్ని వింటున్నాం, చూస్తున్నాం. ఏదో ఒక విధంగా కారణాలు చిన్నవైనా, పెద్దవైనా ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనల వలన కూడా ఆడజాతి అంతరించి పోతుంది. వివాహం, వివాహేతర సంబంధాల కారణాల వలనో, ప్రేమవలనో, అనుమానాల వలనో, అత్తా,కోడళ్ల మధ్య సత్సంబంధాలు లేకపోవడం చేతనో, వరకట్నం తోటో మగపిల్లలు కలగ లేదనో, ఇలా ఎన్నెన్నో కారణాలు స్త్రీల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. గ్రామాలలోను, పట్టణాలలోను జరుగుతున్న సంఘటనలే ఇందుకు నిదర్శనాలు. మన చుట్టుప్రక్కల ఎన్నెన్నో విషయాలు మనసును కలచివేస్తుంటాయి. ఇటీవల అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం పల్లేపల్లి గ్రామంలో గౌరమ్మ అనే మహిళ పాతికేళ్లు నిండకుండానే తన ఇద్దరు ఆడపిల్లల్ని ఆరేళ్లు, రెండేళ్లు నిండకుండానే కొడవలితో గొంతుకోసి చంపి తాను కూడా కొడవలితో గొంతుకోసుకుని ఆత్మహత్య చేసుకోబోయింది.ఇలాంటి సంఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట కాదు, వందలలో, వేలలో జరుగుతున్నాయి. జరుగుతాయి. జరుగబోతున్నాయి కూడా. స్త్రీలు కుటుంబ కలతలతో, కలహాలతో వందేళ్ల నిండు జీవితాలను, వందేళ్ల కాపురాలను కోటగోడల్లా కూల్చుకుంటున్నారు. వాళ్లు ఆత్మహత్య చేసుకోవడంతో తమని నమ్ముకున్న తమవాళ్లను బాధలకు గురిచేస్తున్నారు. నిత్యం కుటుంబ కలహాలతో మనస్థాపాలకు గురయితే ఇలాంటి సంఘటనలే చోటు చేసుకుంటాయని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. ఆత్మహత్య ఆలోచనలు మనసు నుండి వైదొలగాలంటే? సాను కూల దృక్పథం అలవరచుకోవాలి. ప్రతిచిన్న విషయాన్నీ భూతద్దంలోంచి చూడకూడదు. విమర్శల నైనా, సద్విమర్శలనైనా సహృదయంతో ఆహ్వానించాలి. కుటుంబాలలో అత్తా,కోడళ్ల మధ్య పోట్లాటలు, తోడికోడళ్ల మధ్య మనస్పర్థలు మామూలే. అందరి ఇళ్లలోని దోసెలకు చిల్లులున్నట్లు, అందరిళ్లల్లో మనుషుల మధ్య గొడవలు మామూలే. అయితే ఈ గొడవలు హత్య లకు, ఆత్మహత్యలకు మరొకరి వినాశనానికి రహదారులు కాకూడదు. చావు అన్ని సమస్యలకు పరిష్కార మార్గమే అయితే అసలీ భూమిమీద జనాభా ఉండేదే కాదేమో? ఆవేశం, ఆలోచన: ఆవేశం మనిషిలోని విచక్షణా జ్ఞానాన్ని, ఆలోచనాశక్తిని కోల్పోయేలా చేస్తుంది. ఆవేశంతో సమస్యల్ని పరిష్కరించే శక్తిని కోల్పోయి పురుగుల మందులు తాగో, బావ్లలలో పడ్డం ద్వారా, ట్రెయిన్ కింద పడిపోవడం లాంటి విచక్షణారహితమైన పనుల ద్వారా జీవితాల్నే కోల్పోతున్నారు. మనిషిలోని ఆవేశం తగ్గిపోయాక ఆ తర్వాత ఏం చేసినా జీవితాలు తిరిగిరావ్వు. మంచి ఆలోచనల ద్వారా మంచి కార్యాలు చేయగలం. అతిగా ఆలోచించడం చేయకూడదు. ఒక విషయం గురించి నిర్ణయాలు తీసుకునేముందు మంచి,చెడుల్ని బేరీజు వేసుకుని, జీవితాల్ని ఆనందమయం చేసుకోవాలి. కోపం: కోపమే అన్ని సమస్యలకు మూలం. కోపం వచ్చినపుడు కాసేపు మౌనం వహిస్తే కోపం దానంతట అదే తగ్గిపోతుంది. కోపం మనిషిలోని మానవత్వాన్ని నశింపచేస్తుంది. ఇద్దరు మనుషుల మధ్య కోపం చాలా సమస్యల్ని తెచ్చిపెడుతుంది.మానవతకు మూసపోసి రూపాన్నిస్తే అది అమ్మగా రూపుదిద్దు కుంటుంది. అలాంటి అమ్మ, దేవ్డడికి ప్రతిరూపమైన అమ్మలు కష్టాలకు, కన్నీటికి, జీవితంలో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలకు భయపడి, తాము ఆత్మహత్య చేసుకుని, తమ ప్రేమకు ప్రతిరూపాలైన తమ పిల్లలను చంపి, వారు కూడా ఆత్మహత్య చేసుకుంటున్నారు. అసలు మీరెందుకు చావాలి, మీ పిల్లల్నెందుకు చంపాలి? దేవ్డడు మనకిచ్చిన అపురూపమైన మానవజన్మ అనే అవకాశాన్ని చేజేతులారా దూరం చేసుకోవడం, చేయడం నేరం కాదా? మహిళలు సమాజంలో అందరిచేత అణగదొక్కబడుతూ, గోడకు విసిరిన బంతుల్లా పైపై కెదగాలి. తనలోని శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటాలి. తామేమిటో, తమ శక్తియుక్తులేమిటో నిరూపించి, తమ స్థానాన్ని నిరూపించుకోవాలి. గానీ పిరికితనంతోటి ఆత్మహత్య చేసు కోవడం నేరం పాపం. తమలాంటి పిరికి తల్లులకు పుట్టిన నేరానికి పసిబిడ్డల్ని చంపేయడం ఎంత కసాయితనమో కదా? జంతువ్వలు, పక్షులు తమ బిడ్డలనెంత ప్రేమగా చూసుకుంటాయో. ఇలాంటి నిర్ణయాలు అమ్మలకు తగవ్వు. పట్టువిడుపులుండాలి: భార్యాభర్తల మధ్యన కానీ, ఇతర కుటుంబసభ్యుల మధ్యన సత్సం బంధాలుండాలి. అసూయ, ద్వేషాల తోటి ఒకే ఇంట్లో ఉంటూ శత్రువ్వల్లా బతకకూడదు. అపార్థాల్ని వీడి అర్థం చేసుకోవాలి. ఒకరి మనసును మరొకరు తెలుసుకోవాలి. ఒకరికి మరొకరు పరాయివారు కాదనీ, ఒకే గూటిపక్షులని తెలుసుకోవాలి. కోడలిని ప్రేమించి పెళ్లి చేసుకొచ్చాడని అత్తగారికి కోడలిపై కోపం ఉండకూడదు. అత్తగారు ఒక కోడలిని ఒక విధంగాను, మరో కోడలిని మరోవిధంగాను చూస్తుందని కోడళ్లు అత్తలతో పోట్లాటలకు దిగకూడదు. ఇలా ఒకటేమిటి, కుటుంబంలో సవాలక్ష ఎదురయ్యే సమస్యల్ని కుటుంబంలోని వ్యక్తులంతా ఐక్యత తోటి, సఖ్యతను పెంచుకోవాలి. కానీ దాయాదుల్లా కలహాలతో కాపురం చేయకూడదు. అనుమానాలు అపోహలు : ఏడడుగుల సాక్షిగా వందేళ్ల కాపురానికి నాంది పలికిన మూడుముళ్ల బంధాన్ని తెంచే శక్తి ఏ అనుమానాలకు, అపోహలకు లేదు. పెళ్లి అనే బలమైన బంధాన్ని అనుమానాలు బలహీనం చేసి, అపోహలు పెరిగి భార్యభర్తల మధ్యన ఆత్మహత్యలకు, హత్యలకు దారితీసేలా చేస్తోంది. రేలోపు పోయే మబ్బుల్లా ఉండాలి. కానీ ఇద్దరి మధ్యన అనుమానమనే గోడగా నిలవకూడదు. అబలే..: ఆడది ఈ విషయంలో అబలగానే ప్రవర్తిస్తోంది. అసలు పరిస్థితుల్ని సుగమం చేసుకోవడం లేదు. తన ఆలోచనా విధానం తోటి బలహీ నంగా ఆలోచిస్తోంది. ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుని, తన శక్తి సామర్థ్యాలతోటి ఇంటా, బయట మెప్పుపొందుతూ కుటుంబ సభ్యుల మధ్యన వారధిగా నిలవాలి కానీ ఆత్మహత్యకు పాల్పడేటంత తప్పు చేయకూడదు. అమృతవర్షిణి అమ్మగా నిలవాలి కానీ ప్రాణాల్ని కబలించే కసాయి తల్లిగా పేరు పొందకూడదు. దేవుడు తనకు మారుగా అమ్మరూపంలో పిల్లకోసం ప్రతి కుటుంబం కోసం ఈ భువికొరకై పంపించాడని అర్థం చేసుకోవాలి. త్యాగశీలిగా, ఓర్పుతో, నేర్పుతో, తన తెలివితేటలతో మంచి మనిషిగా పేరు పొంది, తన విజ్ఞతతోటి అందరి మన్ననలు పొంది, తాను నొప్పించుకోకుండా, చాకచక్యంతోటి పనుల్ని చేసుకు పోతే, ఎలాంటి అనుమానాలు, అపార్థాలు మనస్పర్థలు చోటు చేసుకోవ్వు.ప్రతి కుటుంబానికి మూల బిందువ్వలైనటువంటి స్త్రీలకోసం వాళ్లు కోరుకున్న, వాళ్లు ఆశించిన వాతావరణం పరిస్థితుల్ని ఏర్పర్చాలి. స్త్రీలకు ఆత్మహత్య చేసుకోవాలన్న, ఆలోచన కూడా కలుగకుండా ఆ ఇంటి కుటుంబసభ్యులంతా వారితో స్నేహభావాన్ని పెంపొందించగలిగితే ఈ ఆత్మహత్యలు కాస్తయినా తగ్గుతాయి. భర్తలు భార్యలపై అనుమానాలు తగ్గించుకుని నమ్మకమనే వారధిపై కలకాలం నడచి, ఆనందమయమైన జీవితాన్ని కొనసాగితే ఈ ఆత్మహత్యలు తగ్గుతాయి. మహిళ జనాభా పెరుగుతుంది.

# మాటకు, మనసుకూ అదుపు



మనుషుల్లో ఎన్ని రకాల రూపురేఖలుంటాయో, మనసుల్లోనూ అంతే ఒక్కొక్కరూ ఒక్కో రకంగా ప్రవర్తిస్తుంటారు. ఎవరు ఎప్పుడు ఎలా స్పందిస్తారో చెప్పలేం. అయితే అందరి సంగతి సరే ఎవరికి వారు మనం ఎప్పుడు ఎలా ఉంటాం అనే విషయం మనకైనా స్పష్టంగా తెలుసా. అంటే ఏ సందర్భంలో మన ప్రవర్తన ఎలా ఉంటుంది, మన భావోద్వేగాలను ఎలా చూపిస్తున్నాము, అనే విషయంపై పూర్తి అంచనా ఉందా? అలా ఉంటే వాటిని సక్రమంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. మీరు ఏఏ విషయాల పట్ల ఎక్కువగా స్పందిస్తున్నారు అనే అంశాన్ని పరిశీలించండి. భావో ద్వేగాలు అనగానే అన్నీ చెడే అనుకోనక్కర్లేదు. మనకు మంచిగా ఉపకరించేవీ ఉంటాయి. ఉదాహరణకు మీలో జిజ్ఞాస ఎక్కువ ఉంటే ఎంతో విజ్ఞానం సంపాదించుకునే అవకాశం ఉంటుంది. అలాగే మీ సహ ఉద్యోగుల పట్ల మీలో ఆసక్తి, వారితో కలిసి పనిచేయాలనే ఇష్టం ఉన్నపుడు ఆఫీసుకి హుషారుగా వెళ్లగలుగుతారు. ?య ఏదైనా సందర్భంలో కోపం, ఆవేశం, అనంగీకారం- ఇవి కలిగినపుడు వాటిని అలాగే ఉంచుకుని సమస్యని పరిష్కరించడానికి పూనుకోకూడదు. వీటిని పక్కకు పెట్టగలిగితేనే అసలు సమస్య పరిష్కారమవుతుంది. ఆయా భావాలు ఏ సందర్భాల్లో మీలో పెచ్చరిలు ?లతున్నాయి, వాటిని ఎలా ఆపాలి అనే విషయాల మీద ఒక పరిశీలన, అవగాహన ఉండాలి. ?య ఎవరితోనైనా ఏదైనా విషయంపై వాదిస్తున్నపుడు మాటల్లో 'నువ్వు అనేమాటని ఎక్కువ వాడకూడదు. 'నువ్వు అనే మాటతో చెప్పదలచుకున్న విషయాన్ని కూడా 'నేను అంటూ చెప్పవచ్చు. నువ్వు అనే పదం ఎక్కువ వాడుతుంటే ఎదుటివారికి మనం వారిని ఎత్తిచూపుతున్నట్టు ఉంటుంది. అదే నేను ఇలా అనుకుంటున్నాను అంటే సర్దిచెబుతున్నట్టు ఉంటుంది. ఏవైనా భావోద్వేగాలు మిమ్మల్ని కుదిపి వేస్తున్నపుడు వెంటనే వాటికి అనుగుణంగా స్పందించకుండా కాస్త విరామం తీసుకోండి. మీలో అలాంటి భావాలను కలిగించిన సందర్భం ఏమిటో ఒక్కసారి గమనించండి. వాటిని పునరాలోచిం చండి. అలా నిదానంగా ఆలోచిస్తే నెగిటివ్ స్పందనలు కచ్చితంగా కాస్తయినా తగ్గుతాయి. ?య బాగా కోపం వచ్చినపుడు లేదా దేనికైనా బాగా కలత చెందినపుడు ఆ ప్రభావం మనసుమీద, శరీరం మీద పడుతుంది. శరీరంలో వణుకు, టెన్షన్ స్పష్టంగా తెలుస్తుంటాయి. ఆ సమయాల్లోనే చాలామంది కోపంతో కేకలు వేయటం, ఏడవటం చేస్తుంటారు. ఇలాంటపుడు వెంటనే చేయాల్సిన ఆలోచన, పని- మనసుని శాంతబరచుకోవటం, అలాగే శరీరాన్ని తిరిగి స్వాధీనంలోకి తెచ్చుకోవటం. ?య ఒక్కోసారి ఉద్యోగ నిర్వహణలో ఉన్నపుడు బాధ కలిగి దుఃఖం వచ్చే సందర్భాలు ఎదురు కావచ్చు. ఇటువంటపుడు సంయమనం పాటిం చడం చాలా కష్టంతో కూడుకున్న పని. వెంటనే అక్కడికక్కడే కళ్ల నుంచి జలజలా నీళ్లు రాల్చడం మంచిపని కాదు. విధి నిర్వహణలో కలిగే బాధకు పలువురు వ్యక్తులు, సంఘటనలు కారణమై ఉండవచ్చు. ఫలితం మీరు అనుభవించవలసి రావచ్చు. ఒకవేళ మీరే కారణమైనా వెంటనే ఏడుపులోకి వెళ్లకుండా తరువాత కర్తవ్యం ఏమిటి అనే విషయంవైపు మీ దృష్టిని మళ్లించాలి. ఒకవేళ ఆపుకోలేని దుఃఖం కలిగితే ఎవరూ చూడకుండా జాగ్రత్తపడటం మేలు. తిరిగి చిరునవ్వుని పెదవుల మీదకు తెచ్చుకుని అందరిలోకి రండి. ?య ఎప్పుడూ ఎలాంటి వివాదాలకు వెళ్లకుండా అలాంటి సందర్భాలకు, మనుషులకు దూరంగా ఉంటూ ఉంటే, ఇక ఎప్పుడైనా అలా చిక్కుకున్న పుడు ఒక్కసారిగా భయం కలుగుతుంది. ఆయా సందర్భాలను ఎదుర్కోవటం కష్టంగా మారు తుంది. అలా కాకుండా అవసరమైన సందర్భాల్లో వాటి నుంచి పారిపోకుండా ఎదుర్కొనేందుకు సిద్ధపడండి. ఒకటి రెండుసార్లు భయం కలగవచ్చు. వాటిని ఎదుర్కోవటం, సంయమనం పాటించడం బాగా కష్టంగా అనిపించవచ్చు. కానీ తరువాత కాలంలో మళ్లీ అవే పరిస్థితులు ఎదురయితే ఎలా ఎదుర్కోవాలి అనే విషయానికి మీ మనసు, శరీరం అలవాటుపడతాయి.

# ఒత్తిడితో కడుపునొప్పి సమస్యలు

ఒత్తిడితో గుండె సంబంధ వ్యాధులు, హిస్టీరియా వస్తాయని విన్నాంకాని? ఒత్తిడికీ, పొట్టకి ఏంటి సంబంధం అనుకుంటున్నారా? సంబంధం ఉంది. మెదడు నుండి పొట్టలోకి ఒక నరం ప్రవహిస్తూ ఉంటుంది. కోపం లేదా ఆందోళనగా ఉన్నపుడు ఈ నరం ఆ ప్రభావాల్ని పొట్టలోకి చేరుస్తుంది. ఇవి జీర్ణక్రియలో తోడ్పడే ప్రత్యేకమైన కణాలను ప్రభావితం చేసి, జీర్ణరసాయనాలు ఎక్కువ మోతాదులో విడుదలయ్యేలా చేస్తాయి. దీనివల్ల పొట్టలో నొప్పి, గ్యాస్, జీర్ణం కాకపోవడం, అసిడిటి లాంటి సమస్యలు తరచుగా తలెత్తుతుంటాయి. అనుభవజ్ఞులైన వైద్యులకు మీ సమస్య ఏంటో ఇట్టే అర్థమవుతుంది. అందుకే సమస్య ఏమీ లేదు ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నించండి అంటూ వైద్యులు సలహా ఇస్తారు. లగ్నం చేయండి. మీరు చేసేది కరెక్టే అయి నపుడు ఆందోళన పడాల్సిన పని లేదు కదా! ఆందోళన లేనపుడు మీ మెదడు అనవసర విషయాలతో, అవిశ్రాంతంగా, ఒత్తిడిగా, నిస్సత్తువగా లేకుండా ప్రశాంతంగా, చురుకుగా ఆలోచించగ లుగుతుంది. ఆఫీసులో అయినా, ఇంట్లో అయినా ఇదే విధానం పనిచేస్తుంది. ఈసారి పొట్టకు సంబంధించిన సమస్యలు తలెత్తినపుడు వెంటనే డాక్టర్ దగ్గరికి పరిగెత్తకుండా ఇలా చేసి చూడండి. తర్వాత అవసరమైతే డాక్టర్ని సంప్రదించవచ్చు. ప్రశాంతత? ప్రశాంతత రోడ్డుమీద నడిచేటపుడు, ట్రాఫిక్‌లో, మీ చుట్టూ ఉన్న వాతావర ణాన్ని చూసి ఆందోళన పడకండి. నీలివర్ణపు ఆకాశాన్ని చూడండి. గాలికి ఊగుతున్న పువ్వులను, ఆకులను గమనించండి. మీ చుట్టూ పరు చుకుని ఉన్న ఆకుపచ్చ, ఎరుపు, పసుపు? లాంటి రంగుల వస్తువు లను పరీక్షించండి. మీ చుట్టూ ఉన్న ప్రకృతిని గమనించండి. దానిని ఆస్వాదించండి. ఉదర సమస్యలు మిమ్మల్ని బాధిస్తే అపుడడగండి. రసాయన చికిత్స మీకు వైద్యులు ఇచ్చిన చీటీలోని మందులు కొనేముందు ఒక్క నిమిషం ఆగండి. ఉత్సాహంగా ఉండే వ్యాఖ్యానాలు మీ మీద మీరే ప్రయోగించుకుని చూడండి. 'ఈ రోజు చాలా మంచిరోజు 'ఈ రోజు నేను ఎంతో స్నేహంగా అందరితోనూ మెలగుతాను అందరితోనూ 'మనసువిప్పి మాట్లాడతాను, 'అవసరమైన సందర్భాల్లో జాలి, కరుణ చూపిస్తాను లాంటి ఉత్సాహపూరిత మైన మాటలు అనుకోండి. దీనివల్ల మెదడులో కొన్ని రకాల రసాయన చర్యలు జరుగుతాయి. వీటిలో ఉత్పన్నమయ్యే రసాయనాలు మందులు వాడకుండానే మీ సమస్యలను దూరం చేస్తాయి. రెండు పనులూ ఒకేసారి ఒకోసారి మీరు చేయాల్సిన పని ఎక్కువగానే ఉంటుంది. అలాగే విశ్రాంతి తీసుకోవడమూ అవసరమే. మానసికంగా ప్రశాంతంగా ఉండడమే విశ్రాంతి కాబట్టి పనిచేసుకునే సమయంలోనే మంద్రస్థాయిలో మంచి సంగీతాన్ని వినండి. అలాగే రెండు మూడు పనులు ఒకేసారి కాకుండా ఒకేపని మీద మీ దృష్టి కేంద్రీ కరించండి. దీనివల్ల ఆందోళన లేకుండా, తక్కువ సమయంలో ఎక్కువ పనులు అయ్యే అవకాశం ఉంది. ఆందోళన లేదు కాబట్టి ఉదర సంబంధ సమస్యలూ ఉండవు. ఆత్మ పరిశీలన మొబైల్ స్విచ్‌ఆఫ్ చేయండి, కంప్యూటర్ షట్‌డౌన్ చేసి మిమ్మల్ని మీరు నిజాయితీగా శోధించుకోండి. మీరు చేస్తున్న పనిమీద



మీకు ఎంత వరకు ఏకాగ్రత ఉంది. మిమ్మల్ని మీరు ఆ పనికి తగిన శక్తిసామర్థ్యాలు ఉన్న వ్యక్తిగా నమ్ముతున్నారా? ఉద్యోగంలోకానీ, ఇంట్లో కానీ మీరే కీ పర్సన్‌గా భావిస్తున్నారా? ఇలా ఆలోచిస్తున్న సమయంలో కాఫీ, టీలకు బదులు చల్లని పాలు తాగండి. మీ పిల్లలు, భర్త, బంధువులు, స్నేహితులు మిమ్మల్ని, మీరు చేసే పనిని సరిగా అర్థం చేసుకోవడంలేదని వారిపట్ల కఠినంగా ఉంటున్నారా ఆలోచించండి. అలాగే మిగతా వారికంటే ఎక్కువ శ్రమిస్తున్నా ఫలితం దక్కడం లేదని బాధపడేవారి విషయంలోనూ ఇది వర్తిస్తుంది. పూర్తి అవగాహనతో పనిచేసుకుంటూ వెళుతున్న వారిని ఉదర సంబంధ సమస్యలు బాధించిన సంఘటనలు చాలా తక్కువ. ఆ పనిలో వారు ఆనందం పొందలేకపోయినా, ఆనవసరపు ఆందోళనతో కోల్పోయేది ఏమీ లేకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు వారిని బాధించవు. మన శారీరక ఆరోగ్యం మన మానసిక స్థితి మీదే ఆధారపడి ఉంటుంది. మన చుట్టూ ఉన్న వాతావరణంలో ఇలాంటి పరిస్థితులు ఉంటే మనం వాటిని పట్టించుకోకపోయినా వాటి ప్రభావం పొట్ట మీద ఉంటుంది. మన సబ్ కాన్షియస్ మైండ్(అంతఃశ్చేతన)లో ఉన్న ఈ ప్రభావాలు ఉదరసంబంధ సమస్యలకు దారితీస్తాయి. అందుకే మీ రోజువారీ కార్యక్రమాలు సమతుల్యంగా, ప్రశాంతంగా ఉండేలా చూసుకోండి. విరామాలు అవసరం ఒక పనికి మరో పనికి మధ్యలో లేకుండా మనసును కాసేపు ఖాళీగా వదలండి. చల్లచల్లగా, తియ్యతియ్యగా వేడి పదార్థాలను, పుల్లని పదార్థాలను వీలయినంతవరకు తీసుకోకుండా చూసుకోండి. అన్నింటికంటే నీళ్లు చాలా శ్రేష్ఠమైనవి. ఎప్పుడూ నీళ్లేనా అనిపిస్తే కాస్త సోడా తాగండి. పళ్ల రసాలు శరీరారోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తక్కువ తినండి కొవ్వు పదార్థాలు, పొట్టను భారంగా చేసే పదార్థాలు, నూనె పదార్థాలకు దూరంగా ఉండండి. అన్నం, పాలు, కమలాఫలాలు, దోసకాయలు, బఠానీలు, బంగాళాదుంపలు, మొలకెత్తిన ధాన్యాలులాంటివి మీరు తినే ఆహారంలో తప్పనిసరిగా ఉండేలా చూసుకోండి. చుట్టూ ఉండే వాతావరణం మీ చుట్టూ వాతావరణం, మీ గది ప్రశాంతంగా, మీకు ఆహ్లాదాన్ని కలిగిం చేలా ఉండేట్టు మార్చుకోండి.

# కొబ్బరి ప్రయోజనాలు


కొబ్బరికాయ మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది. పై పీచు మొదలుకొని లోపలి గుజ్జు వరకు పనికొస్తుంది కాబట్టే దీన్ని సంపూర్ణ ఫలం అన్నారు. శుభకార్యాల సమయంలో కొబ్బరికాయ తప్పనిసరి అంటే ఎంత ప్రాముఖ్యముందో ఊహించుకోవచ్చు. ఇక దీని లోపలి కొబ్బరి వరకు చేరడానికి కొంచెం కష్టపడాల్సిందే. ముందు పై పీచునంతా ఒలి చేయాలి. అప్పుడు ముదురు గోధుమరంగు పెంకుతో ఒకవైపు మూడు కళ్లతో ఉన్న కొబ్బరికాయ కన్పిస్తుంది. దీన్ని పగలకొడితే లోపల కొబ్బరి నంటి పెట్టుకొని ఉండే ముదురురంగు పొర మరొకటి ఉంటుంది. కొబ్బరికాయ కొనేటప్పుడే కొంత జాగ్రత్త తీసుకోవాలి. ఏడాది పొడవ్వునా ఇవి దొరుకుతాయి. కాయ పెద్దగా ఉండి కదిలిస్తే లోపలి నీటిశబ్దం వచ్చేది ఎంచుకోవాలి. కళ్ల వద్ద తడిగా ఉండేవి ఎంచుకోకూడదు. పగలగొట్టకుండా ఉంచితే కొబ్బరికాయలు రూమ్ టెంపరేచర్‌లో నెలవరకు నిల్వ ఉంటాయి. కొబ్బరికాయ పగలగొట్టడం, ఒలిచి ఉప యోగించడం మనకు తెలిసినవే. తెలియనిదేమిటంటే కొబ్బరితో ఎన్ని రకాలు ఇప్పుడు దొరుకుతున్నాయని. తురిమిన కొబ్బరి పొడి, క్రీము, కొబ్బరి పాలు. ఇలా రకరకాలుగా వంటల్లో, ఇతరత్రా ఉపయోగిస్తున్నారు. అవే ఇక్కడ చూపినవి. చాలావరకు ఇవన్నీ



పెద్దపెద్ద స్టోర్సులో లభిస్తున్నాయి. తురిమిన కొబ్బరిలో రకాలు తురిమి ఎండపెట్టిన కొబ్బరి. కొంచెం పెద్ద సైజులో కొబ్బరిని పలుచగా, పొడవ్వుగా తురుముకొని ఎండబెట్టుకోవాలి. వీటిని గాలి చొరబడని సీసాల్లో భద్రం చేసి ఫ్రిజ్‌లో ఉంచుకుంటే అవసరమయినప్పుడు కూరల్లో వేసుకుంటే రుచి బాగుంటుంది. కొబ్బరి క్రీమ్ ఒక వంతు నీటికి నాలుగు వంతుల కొబ్బరి కలిపి తయారుచేస్తారు. దీనిలో కొవ్వు తీసిన వెరైటీ కూడా దొరుకుతుంది. క్రీమ్ వంటి కొబ్బరి కొబ్బరినంతా క్రీములా మార్చి గడ్డలుగా చేసి అమ్ముతారు. కావలసినప్పుడల్లా ఫ్రిజ్ నుంచి తీసి వాడుకోవచ్చు. కొబ్బరిపాలు సమపాళ్లల్లో కొబ్బరి, నీరు కలిపి ఆ మిశ్రమాన్ని బాగా వడకట్టి, కొబ్బరిపాలు తయారుచేస్తారు. పలు స్వీట్లు, అన్నం వంటకాల్లో ఉపయోగిస్తారీ పాలు. కొబ్బరిపాల పొడి స్ప్రే, డ్రయ్యింగ్ టెక్నాలజీ ద్వారా తయారు చేస్తారు. దీన్ని గోరువెచ్చటి నీటిలో కలిపితే కొబ్బరిపాలు రెడీ. చూశారా కొబ్బరిని ఎన్ని రకాలుగా ఉపయోగించవచ్చో తెలిసిందిగా. ఇలా వెరైటీతో వంటకాలు చేస్తే కొత్తరుచులు వస్తాయనడంలో సందేహం అనవసరం.

# కాకర కరకర

కావలసినవి కాకరకాయలు-పావ్వకేజీ, మజ్జిగ-కప్పు పసుపు-అరచెంచా, ఉప్పు-తగినంత ఉల్లిపాయలు-రెండు (మెత్తగా రుబ్బుకోవాలి) అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా చొప్పున శనగపిండి-కప్పు, కారం-రెండు చెంచాలు నూనె-వేయించడానికి సరిపడా విధానం కాకరకాయల్ని రెండు ముక్కలుగా తరిగి, మధ్యలో కొద్దిగా గాటు పెట్టాలి. బాణలిలో మజ్జిగ, పసుపు తీసుకునికాకరముక్కల్ని వేసి ఉడికించి పెట్టుకోవాలి. ఇప్పుడు ఓ గిన్నెలో ఉల్లిపాయ మిశ్రమం, అల్లం వెల్లుల్లి ముద్ద, చెంచా శనగపిండి కారం, తగినంత . ఈ మిశ్రమాన్ని కాకరకాయ ముక్కల్లో కూరాలి. మిగిలిన శనగపిండిని బజ్జీలపిండిలా గరిటెజారుగా కలపాలి. అవసరమను కుంటే కొద్దిగా ఉప్పు వేసుకోవచ్చు. సిద్ధం చేసుకున్న కాకరముక్కల్ని





# మూవీ రివ్యూ : సార్ మేడమ్



'సార్ మేడమ్' మూవీ రివ్యూ నటీనటులు: విజయ్ సేతుపతి- నిత్యా మీనన్- ఆర్కే శంకర్-చెంబన్ వినోద్ జోస్- దీపా శంకర్- యోగిబాబు- కాళి వెంకట్-శరవణన్ తదితరులు సంగీతం: సంతోష్ నారాయణన్ ఛాయాగ్రహణం: సుకుమార్ నిర్మాతలు: సెంథిల్ త్యాగరాజన్-అర్జున్ త్యాగరాజన్ రచన-దర్శకత్వం: పాండిరాజ్ కథ: ఆకాష్ అలియాస్ ఆకాశం (విజయ్ సేతుపతి) పదో తరగతిలో ఫెయిలవడంతో చదువు మానేసి.. సొంతంగా నాన్ వెజ్ హోటల్ పెట్టి దాన్ని కుటుంబంతో కలిసి విజయవంతంగా నడుపుతుంటాడు. అతను డిగ్రీ చదివిన రాణి (నిత్యా మీనన్)ని పెళ్లి చూపులు చూసేందుకు వెళ్తాడు. అక్కడ ఆకాశం బాగా చదువుకున్నట్లు అబద్ధం చెప్పి రాణి కుటుంబాన్ని పెళ్లికి ఒప్పిస్తుంది ఆకాశం తల్లి. ఐతే రాణికి మాత్రం తన గురించి నిజం చెప్పి ఆమె మనసు గెలుచుకుంటాడు ఆకాశం. ఇద్దరూ ఒకరినొకరు ఎంతో ఇష్టపడి పెళ్లి చేసుకున్న ఆకాశం-రాణి.. తర్వాత మాత్రం గొడవ పడతారు. అపార్థాలు పెరిగిపోయి విడాకులు తీసుకునే వరకు వెళ్లిపోతారు. ఇంతకీ వీరి మధ్య గొడవలకు కారణమేంటి.. అవి పరిష్కారం అయి ఇద్దరూ తిరిగి కలిశారా లేదా అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: పేరుకు తమిళ నటుడే అయినా బహు భాషల్లో మంచి ఆదరణ తెచ్చుకున్నాడు విజయ్ సేతుపతి. నిత్య మీనన్ సైతం తన లాగే మంచి పెర్ఫామర్ గా గుర్తింపు సంపాదించింది. కంటెంట్ తో సంబంధం లేకుండా వీరి నటన కోసం థియేటర్లకు వెళ్లే ప్రేక్షకులు ఉన్నారు. అలా విడి విడిగా అంత మంచి గుర్తింపు తెచ్చుకున్న ఇద్దరు మేటి నటులు కలిసి సినిమా చేస్తే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి ఉంటుందనడంలో సందేహం లేదు. అనువాద చిత్రమైనప్పటికీ తెలుగు ప్రేక్షకులు కూడా 'సార్ మేడమ్' సినిమాను చూడాలనుకోవడానికి ఇంతకుమించి కారణం అక్కర్లేదు. ఐతే వైవిధ్యమైన పాత్రలు.. నటనకు పెట్టింది పేరైన ఈ ఇద్దరితో తమిళ దర్శకుడు పాండిరాజ్ ఒక సగటు ఫ్యామిలీ డ్రామా తీశాడు 'సార్ మేడమ్'లో. ఫ్యామిలీ డ్రామాలో అయినా కొత్తగా ఏమైనా చూపించాడా అంటే అదేమీ లేదు. సీరియళ్లలో చూసే భార్యాభర్తల అపార్థాలు.. అత్తా కోడళ్ల గొడవలు.. పంచాయితీల చుట్టూనే మొత్తం సినిమాను లాగించేశాడు. సేతుపతి-నిత్యా మీనన్ ఎప్పట్లాగే తమ పాత్రల్లో ఒదిగిపోయినా.. అక్కడక్కడా కొన్ని కామెడీ సీన్లు వర్కవుట్ అయినా.. తమిళ అతి డామినేట్ చేసేలా సాగే రొటీన్ ఫ్యామిలీ డ్రామా నిరాశకే గురి చేస్తుంది. ఎంతో ఇష్టపడి పెళ్లి చేసుకున్న జంట మధ్య అపార్థాలు రావడం.. వాళ్లిద్దరూ విడిపోయే పరిస్థితి వచ్చి మళ్లీ కలవడం.. సింపుల్ గా 'సార్ మేడమ్' కథ ఇది. ఇలాంటి కథలు బోలెడన్ని చూశాం. జంట మధ్య విభేదాలను చూపించడానికి రకరకాల మార్గాలున్నాయి. ఐతే దర్శకుడు పాండిరాజ్ మాత్రం ఎక్కువ క్రియేటివిటీ వాడకుండా.. సగటు మధ్య తరగతి ఇళ్ళలో ఏం జరుగుతుందో అది చూపించాలని అనుకున్నాడు. భార్యాభర్తల మధ్య గొడవలు రావడంలో ఎక్కువగా భర్త తల్లి.. ఆడబిడ్డ.. భార్య తల్లి లాంటి వాళ్లు కారణమవుతుంటారు. వీరిలో ఒకరితో ఒకరికి పొసగకపోవడం.. ఒకరి మీద ఒకరు చాడీలు చెప్పడం.. వెనుక ఉండి ఒకరు రెచ్చగొట్టడం.. లాంటి కారణాలు గొడవలకు దారి తీస్తాయి. ప్రతి ఇంట్లో ఉండే ఇలాంటి వ్యవహారాలను సినిమాల్లో కూడా చూపిస్తుంటారు కానీ.. అది ఒకటో రెండో సీన్ల వరకు అయితే ఓకే. కానీ సినిమా అంతా ఇవే వ్యవహారాలతో నడిపిస్తే? గొడవలు.. అలకలు.. అపార్థాలు.. ఇగోలు.. బుజ్జగింపులు.. పంచాయితీలు.. ఇలా సినిమా మొత్తం వీటి చుట్టూనే తిరిగితే? సేతుపతి-నిత్యా మీనన్ లాంటి జంటను పెట్టుకుని ఇదేం నస అనిపించకుండా ఉంటుందా? 'సార్ మేడమ్' సినిమా సరిగ్గా అదే ఫీలింగ్ కలిగిస్తుంది. ఒటలవతీబితిబవఎవనిబి సేతుపతి-నిత్యల మధ్య కెమిస్ట్రీ.. వారి మధ్య కొన్ని సరదా సన్నివేశాలు.. అక్కడక్కడా కొన్ని కామెడీ సీన్లు 'సార్ మేడమ్'లో కొంత మేర ఎంగేజ్ చేస్తాయి. కానీ వీటి నిడివి తక్కువ. విసుగు తెప్పించే ఫ్యామిలీ డ్రామాతోనే మిగతా సినిమా అంతా నిండిపోయింది. ప్రేక్షకులకు కొంచెం రిలీఫ్ ఇవ్వడానికైనా దర్శకుడు వేరే ఎపిసోడ్లు ఏమైనా పెట్టాల్సింది. కానీ హీరో హీరోయిన్ల మధ్య పరిచయం.. హోటల్లో పరోటాల చుట్టూ తిరిగే కొన్ని సీన్ల వరకు ఆసక్తికరంగా అనిపించే 'సార్ మేడమ్' తర్వాత.. సీరియల్ తరహాలో సాగే సిల్లీ గొడవల చుట్టూ తిరుగుతూ ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడుతుంది. పూర్తిగా తమిళ నేటివిటీతో మరీ లౌడ్ గా సాగే సీన్లు ఒక దశ దాటాక విసుగు పుట్టిస్తాయి. కామెడీ సైతం మరీ లౌడ్ గా ఉండి ఎంజాయ్ చేయలేని విధంగా తయారైంది. సినిమా ముగింపు సన్నివేశాలు ప్రేక్షకుల అంచనాకు తగ్గట్లే ఉంటాయి. అక్కడ కొంచెం ఎమోషన్ వర్కవుట్ అయింది. మొత్తంగా చూస్తే సేతుపతి-నిత్య నటన కోసం.. వాళ్లిద్దరి కెమిస్ట్రీ కోసం 'సార్ మేడమ్' చూడాలనుకుంటే ఓకే కానీ.. చాలా రొటీన్ గా సాగే ఈ ఫ్యామిలీ డ్రామా అందరికీ రుచించడం కష్టమే. నటీనటులు: విజయ్ సేతుపతి నటనకు వంక పెట్టడానికి ఏముంటుంది? పాత్ర ఏదైనా సులువుగా ఒదిగిపోయే అతను.. ఆకాశం పాత్రలోనూ అలాగే మెప్పించాడు. ఎక్కడా సేతుపతి కనిపించనివ్వకుండా.. ఆకాశం అనే క్యారెక్టర్ మాత్రమే హైలైట్ అయ్యేలా పెర్ఫామ్ చేశాడు. సినిమాను డ్రైవ్ చేసేది తన పాత్రే. సగటు పల్లెటూరి మధ్య తరగతి వ్యక్తిగా తన ఆహార్యం.. నటన రెండూ బాగున్నాయి. నిత్యా మీనన్ కూడా రాణి పాత్రలో సహజంగా నటించి మెప్పించింది. ఒకప్పటితో పోలిస్తే తన లుక్ కొంచెం ఆడ్ గా అనిపించినా.. ఈ పాత్రకు అయితే సరిపోయింది. పతాక సన్నివేశాల్లో తన నటన బాగుంది. యోగిబాబుకు చాలా స్క్రీన్ టైం ఉన్నా.. కామెడీ పండలేదు. మలయాళ నటుడు చెంబన్ హీరోయిన్ తండ్రి పాత్రలో రాణించాడు. హీరోయిన్ అన్నగా ఆర్కే సురేష్ బాగా చేశాడు. హీరో తల్లి పాత్రలో దీపా శంకర్ చాలా సహజంగా నటించింది. కాళి వెంకట్.. శరవణన్.. మిగతా నటీనటులు ఓకే. సాంకేతిక వర్గం: సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ తన మార్కు పక్కన పెట్టి.. ఈ కథకు తగ్గట్లు పాటలు-నేపథ్య సంగీతం అందించాడు. పాటలు వినసొంపుగా లేవు కానీ.. కథకు తగ్గట్లు సాగాయి. నేపథ్య సంగీతం బాగుంది. సుకుమార్ ఛాయాగ్రహణం ఓకే. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. ఒకప్పుడు 'పసంగ' సహా వైవిధ్యమైన కథలతో ఆకట్టుకున్న రైటర్ కమ్ డైరెక్టర్ పాండిరాజ్.. 'సార్ మేడమ్' కోసం మరీ రొటీన్ కథను ఎంచుకున్నాడు. సేతుపతి-నిత్య లాంటి జంటను పెట్టుకుని అతను ఇలాంటి కథను తీయాలనుకోవడం ఆశ్చర్యం. రచన- దర్శకత్వ పరంగా అంత మెరుపులేమీ కనిపించవు.

# పెద్ది కాదు విశ్వంభర ఉందని మర్చిపోయారా..?



మెగా హీరోల సినిమాలకు మెగా ఫ్యాన్స్ చేసే హంగామా ఒక రేంజ్ లో ఉంటుంది. మెగా సినిమా ఏదైనా వస్తుంది అంటే చాలు వాళ్లు చేసే హంగామా హైప్ ఎక్కిస్తుంది. ప్రజెంట్ మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర, ఓ పక్క గ్లోబల్ స్టార్ రాం చరణ్ పెద్ది రెండు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. విశ్వంభర సినిమా పూర్తైా గ్రాఫిక్స్ వర్క్ జరుపుకుంటుంది. ఐతే విశ్వంభర డైరెక్టర్ వశిష్ట వరుస ఇంటర్వ్యూస్ లో సినిమా గురించి ఇంటర్వ్యూస్ ఇస్తున్నాడు. కానీ అవేవి ఆశించిన రేంజ్ లో బజ్ క్రియేట్ చేయట్లేదు. పెద్ది మీద మెగా ఫ్యాన్స్ ఫోకస్.. మెగా ఫ్యాన్స్ అంతా కూడా తమ ఫోకస్ అంతా కూడా పెద్ది మీద ఉంచారు. మధ్యలో విశ్వంభర సినిమా ఒకటి ఉందని మర్చిపోయినట్టు ఉన్నారు. విశ్వంభర సినిమాను వశిష్ట చాలా గ్రాండియర్ గా తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తుంది. ఐతే సినిమా గురించి ఈ సైలెన్స్ అంతా మంచిదే అంటున్నారు. ఎందుకంటే సినిమాపై ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి సర్ ప్రైజ్ చేస్తే సూపర్ హిట్ అవుతుంది. అలా కాకుండా సినిమాపై భారీ హైప్ వచ్చి ఆ అంచనాలను అందుకోకపోతే దెబ్బ పడుతుంది. హీరోగా గట్టి స్కెచ్‌తోనే మెగా ఫ్యాన్స్ ఐతే మాట్లాడితే పెద్ది, ఓజీ అంటారే తప్ప చిరంజీవి విశ్వంభర గురించి సోషల్ మీడియాలో ఎక్కడ ప్రస్తావించట్లేదు. ఇంత లో ప్రొఫైల్ లో చిరు సినిమా ఉండటం చాలా పెద్ద షాకింగ్ న్యూస్ అని చెప్పొచ్చు. యువి క్రియేషన్స్ బ్యానర్ లో తెరకెక్కుతున్న విశ్వంభర సినిమా విజువల్ ట్రీట్ ఇస్తుందని తెలుస్తుంది. ఐతే ఈ సినిమాపై ఫ్యాన్స్ గురి కుదరాలంటే మరో ప్రమోషనల్ వీడియో వదలాలి. త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా.. విశ్వంభర షూటింగ్ మొదలైనప్పుడు ఒక గ్లింప్స్ వదిలారు. ఆ నెక్స్ట్ ఒక సాంగ్ వచ్చింది. ఫస్ట్ గ్లింప్స్ ఓకే కానీ సాంగ్ రీచ్ అవ్వలేదు. ఐతే త్వరలో సినిమా నుంచి మరో టీజర్ రాబోతుందట. అది వచ్చిన తర్వాత విశ్వంభర మీద అంచనాలు పెరుగుతాయని అంటున్నారు. విశ్వంభర సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా సినిమాలో మీనాక్షి చౌదరి, ఆషిక రంగనాథ్ కూడా ఉన్నారు. విశ్వంభర రిలీజ్ ఎప్పుడన్నది కూడా క్లారిటీ లేదు. సెప్టెంబర్ రిలీజ్ అంటున్నారు కానీ అది ఇంకా కన్ ఫర్మ్ చేయలేదు. సో మెగా ఫ్యాన్స్ నిరాశకు అది కూడా ఒక రీజన్ అయ్యి ఉండొచ్చు.

# బ్రదర్ ఆఫ్ మృణాల్.. హీరోగా గట్టి స్కెచ్‌తోనే



బాలీవుడ్ లో నటవారసులకు కొదవేమీ లేదు. ఖాన్‌లు, కపూర్‌లు, బచ్చన్ ల కుటుంబాల నుంచి నటవారసులు పెద్ద తెరను ఏలేందుకు దూసుకొస్తున్నారు. అగ్ర సినీకుటుంబాల నుంచి నటీమణుల వెల్లువ కూడా అంతకంతకు పెరుగుతోంది. ఇలాంటి సమయంలో అందాల కథానాయిక మృణాల్ ఠాకూర్ తన సోదరుడు ధవల్ ఠాకూర్ ని వెండితెరకు పరిచయం చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. ధవల్ ఠాకూర్ 'తుక్రా కే మేరా ప్యార్' అనే ప్రేమకథా చిత్రంతో ఓటీటీలో ఆరంగేట్రం చేసాడు. ఇది గత ఏడాది నవంబర్ లో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ ప్రారంభమైంది. ఇప్పుడు పెద్దతెరపై కథానాయకుడిగా రాణించేందుకు అతడు భారీ ప్రణాళికల్ని కలిగి ఉన్నాడు. ఒశ్రీబనీ ఖీవజీట – ఆడియన్స్‌కు బాలీవుడ్ స్టార్ క్షమాపణలు పక్కింటి అబ్బాయిలా... ధవల్ చూడటానికి పక్కింటి అబ్బాయిలా కనిపిస్తున్నాడు. షాహిద్ కపూర్ సోదరుడు ఇషాన్ ఖట్టర్ లా, ట్వల్త్ ఫెయిల్ విక్రాంత్ మాస్సేలా నేచురల్ లుక్స్ తో ఆకర్షిస్తున్నాడు. తన సోదరి మృణాల్ సలహాలు సూచనలు అనుసరిస్తూ బుద్ధిమంతుడిలా అతడు పరిశ్రమను అల్లుకుపోవడానికి సిద్ధంగా ఉన్నాడు. తొలి ప్రయత్నం 'తుక్రా కే మేరా ప్యార్' అతడి టీనేజీ దూకుడుకు తగ్గ కథాంశంతో రూపొందింది. ఈ చిత్రంలో ప్రేమకథతో పాటు, కుల వర్గ పోరాటాల నేపథ్యం.. కొత్త తరహా ప్రతీకార గాథ ఆకట్టుకున్నాయి. అతడు తొలి ప్రయత్నమే అందరి దృష్టిని ఆకర్షించినా, పెద్ద తెరపై ఇంకా చాలా నిరూపించుకోవాల్సి ఉంది. పరిశ్రమలో టాప్ హీరోయిన్ గా ఎదిగేసిన మృణాల్ మార్గదర్శనంలో ధవల్ ఠాకూర్ మరింత షైన్ అయ్యేందుకు ఛాన్సుంది. ప్రస్తుతం అతడు బాక్సింగ్ ప్రాక్టీస్‌లో బిజీ బిజీగా ఉన్నాడు. జిమ్ లో కసరత్తులు చేస్తూ పర్ఫెక్ట్ ఫిట్ బాడీని ప్రిపేర్ చేస్తున్నవీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. తాజాగా 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌లోతనసోదరుడు ధవల్ ఠాకూర్ తో పాటు మృణాల్ కనిపించింది. అజయ్‌దేవగన్- మృణాల్ ప్రధాన పాత్రల్లో నటించిన సన్ ఆఫ్ సర్దార్ 2 చక్కని కామిక్ టైమింగ్ తో రూపొందించిన ఎమోషనల్ డ్రామా.. ఈ గురువారం సాయంత్రం ప్రివ్యూ షోలో సెలబ్రిటీలు సందడి చేసారు. అందరిలో యువహీరో ధవల్ ఛామింగ్ లుక్స్, ఫ్యాషన్‌సెన్స్,అందమైన చిరునవ్వు చూపరులను ఆకర్షించాయి. ఇక మృణాల్-ధవల్‌జోడీనికెమెరాల్లో బంధించేందుకు స్టిల్ ఫోటోగ్రాఫర్లు పోటీ పడ్డారు. 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ కోసంకాస్టింగ్‌తోపాటు, పలు వురు టాప్‌బాలీవుడ్‌స్టార్లు ఎటెండయ్యారు.

# ఆ ఒక్క మాటతో 'కూలీ' హైప్ డబుల్

సూపర్ స్టార్ రజనీకాంత్ ఫ్యాన్స్‌తో పాటు అన్ని భాషల ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మూవీ 'కూలీ'. రజనీకాంత్ కు పాన్ ఇండియా రేంజ్‌లో అభిమానులు ఉంటారు, అంతే కాకుండా ఆయన సినిమాలు గతంలో ఇతర భాషల్లోనూ భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. తమిళ్‌లో రూపొందిన రజనీకాంత్ సినిమాలు దేశం మొత్తం కుదిపేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఆ మధ్య జైలర్ సినిమాతో మరోసారి రజనీకాంత్ తన సత్తా చాటిన విషయం తెల్సిందే. జైలర్ తర్వాత మళ్లీ ఆ స్థాయి సినిమా కోసం అభిమానులు వెయిట్ చేస్తున్నారు. త్వరలో రాబోతున్న కూలీ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలు పెంచే విధంగా మెల్ల మెల్లగా ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తున్నారు. ఆగస్టు 14న భారీ ఎత్తున విడుదల కాబోతున్న కూలీ సినిమా ప్రమోషన్స్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కూలీ సినిమాలోని పవర్ హౌస్ పాట గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఇటీవల రజనీకాంత్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ పాట గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జైలర్ సినిమాకు అనిరుధ్ అందించిన సంగీతం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా జైలర్ కోసం అనిరుధ్ అందించిన హుకుం సాంగ్ నెవ్వర్ బిఫోర్ అన్నట్లుగా నిలిచిన విషయం తెల్సిందే. రజనీకాంత్ అభిమానులు మాత్రమే కాకుండా అందరు హీరోల అభిమానులు ఆ థీమ్‌ను ఆస్వాదించారు. హీరోయిజంను మ్యూజిక్‌తోనూ ఎలివేట్




చేయవచ్చు అని దీన్ని బట్టి నిరూపితం అయ్యింది అంటూ అభిమానులు, ఇండస్ట్రీ వర్గాల వారు ఆ సమయంలో మాట్లాడుకున్న విషయం తెల్సిందే. హీరోగా గట్టి స్కెచ్‌తోనే అనిరుధ్‌కి ముద్దు పెట్టిన రజనీకాంత్ జైలర్ సినిమాలోని హుకుం పాట గురించి రజనీకాంత్ స్పందిస్తూ.. అనిరుధ్ భవిష్యత్తులో ఎప్పుడూ ఈ పాటను మించిన పాటను ఇవ్వలేడు అన్నాడు. అంతే కాకుండా స్టేజ్ పై అనిరుధ్‌కి ముద్దు పెట్టిన ఘటన అభిమానులు అంత సులభంగా మర్చి పోరు. రజనీకాంత్ నుంచి మళ్లీ ముద్దు పెట్టించుకోవాలి అనుకున్నాడో ఏమో కానీ అనిరుధ్ మరోసారి అంతకు మించిన పాటను కూలీ సినిమా కోసం అందించాడు. పవర్ హౌస్ పాట ఫ్యాన్స్‌కి పూనకాలు తెప్పించే విధంగా ఉంటుంది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. కేవలం రజనీకాంత్ ఫ్యాన్స్ మాత్రమే కాకుండా ప్రతి ఒక్క హీరో అభిమానులు సర్‌ప్రైజ్ అయ్యే విధంగా ఆ పాట ఉంటుందని, హుకం పాటకు రెట్టింపు హైప్ ఇచ్చే విధంగా ఉంటుందని స్వయంగా రజనీకాంత్ ఇంటర్వ్యూలో చెప్పడం చర్చనీయాంశంగా మారింది. ఒశ్రీబనీ ఖీవజీట – సామ్ 'ఫ్యామిలీ మ్యాన్' మూడో పార్ట్.. ఈసారి మరింతగా... హుకుంను మించిన పాటను అనిరుధ్ ఇవ్వలేడని అనుకున్నాం. కానీ అతడు పవర్ హౌస్ పాటతో నా అభిప్రాయం తప్పు అని నిరూపించాడు. అతడి మ్యూజిక్ పవర్ ఏంటి అనేది మరోసారి పవర్ హౌస్ పాటతో లోకానికి చెప్పబోతున్నాడని రజనీకాంత్ చెప్పాడు. రజనీకాంత్ చెప్పిన ఈ ఒక్క మాటతో కూలీ సినిమా హైప్ డబుల్ అయింది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో సినిమా కావడంతో రాబోతున్న కారణంగా రజనీకాంత్ ఫ్యాన్స్‌కి ఫుల్ మీల్స్ ఖాయం అనే నమ్మకం ఉంది. ఇలాంటి సమయంలో రజనీకాంత్ వ్యాక్యలు మరో లెవల్‌కి సినిమాను తీసుకు వెళ్లాయి అనడంలో సందేహం లేదు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**